నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
27 మార్చి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల

# ఆప్తులకు అన్న.. ఏలూరి సాంబన్న

**ప్రజా జీవితంలో దశాబ్దానికి పైగా సేవలు - పర్చూరును టిడిపికి కంచుకోటగా మార్చిన ఏలూరి**
**చంద్రబాబు ఆశయ స్ఫూర్తికి నిదర్శనం ఏలూరి నాయకత్వం**
**రైతన్నలకు అండగా సాంబశివరావు - ఏలూరి సేవతో.. పేదల జీవితాల్లో వెలుగులు**
**ఏలూరి నాయకత్వాన్ని జై కొడుతున్న ప్రజలు**



ప్రజలకు కష్టం వస్తే ఆయన ఆగరు.. నమ్మినవాళ్లే ఆయనకు ఆప్తులు.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసేవ ఆయన లక్ష్యం.. తన నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పరితపిస్తారు.. ప్రజలకు అండగా ఉంటారు.. సేవలో ముందుంటారు.. పుష్కరకాలంగా ప్రజాసేవలో జీవితాన్ని అంకితం చేసి ప్రజలను అన్ని రంగాల్లో గెలిపిస్తూ తాను గెలుస్తూ ప్రజానీరాజనం పొందుతున్నారు పర్చూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు....

7 లో...



## ఒంగోలు గడ్డపై టిడిపి జెండా ఎగరేస్తాం

**కలిసికట్టుగా పనిచేద్దాం, సైకో జగన్‌ను ఇంటికి సాగనంపుదాం**
**వైసిపి అరాచక పాలన నచ్చకే టిడిపిలోకి వలసల పర్వం**
**గద్దలగుంటలో దామచర్ల సమక్షంలో 200 మంది టిడిపి తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు గడ్డపై టిడిపి జెండాను ఎగరేస్తామని కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ధీమాను వ్యక్తం చేశారు. సైకో పాలన నచ్చకే క్యాడర్ అంతా వైసిపి వీడి టిడిపిలోకి వస్తున్నారని అన్నారు. ఒంగోలు నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని గద్దలగుంట డివిజన్‌కు చెందిన వైసిపి రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్రావు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం రాత్రి బహిరంగ సభ ఏర్పాటు చేసి దామచర్ల సమక్షంలో పార్టీలోకి చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారుగా 200 మందికి దామచర్ల కండవాలు కప్పి సాదర స్వాగతం పలికారు. కలిసికట్టుగా పని చేసి వైసిపి అరాచకపాలనను ఇంటికి సాగనంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు నత్తల కనకారావు, మంత్రి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, గుర్రాల రాజ్ విమల్, పి. హఘయ్యరాజు, రాయపాటి అరుణ, పి. అంకరాజు, అరిగా శంకర్, కళాతోటి బాబురావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కలిసికట్టుగా పని చేయండి

**బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను కలవండి**
**అత్యధిక మెజార్టీతో ఒంగోలులో ఘన విజయం సాధించాలి**
**టిడిపి, జనసేన నగర నేతలకు దామచర్ల, రియాజ్ దిశానిర్దేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న రోజులు మనకెంతో కీలకం, సమిష్టిగా పని చేస్తూ టిడిపి గెలుపుకు శ్రమించాలని కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో ఒంగోలు నగర పరిధిలోని టిడిపి, జనసేన నగర నాయకులు, డివిజన్ అధ్యక్షులతో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి దామచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలకు దిశా నిర్దేశం చేశారు. టిడిపి, జనసేన శ్రేణులు బూత్ స్థాయిలో పర్యటించాలన్నారు. ప్రతీ ఓటరను కలిసి, టిడిపి గెలుపు ఎంత అవసరమో వివరించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించాలి. సైకో పాలన పోయి చంద్రన్న పాలన వస్తేనే రాష్ట్రంతో పాటు ప్రజలు భవిష్యత్తు మారుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, టిడిపి నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, ఇరు పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్లను ప్రలోభ పట్టే చర్యలను కట్టడి చేయాలి

**చెక్‌పోస్టులను మరింత బలోపేతం చేయాలి**
**ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం పెంచాలి**
**అధికారుల సమీక్షలో కలెక్టర్ దినేష్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీల కోసం ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా మద్యం, డబ్బు, ఇతర వస్తువులను తరలి స్తున్నట్టు గుర్తిస్తే అప్పటికప్పుడే సీజ్ చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో





జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ సభ్యులు, ఇతర అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. చెక్‌పోస్టులలో తనిఖీ చేస్తున్న దృశ్యాలను నిర్దిష్ట గంటల వ్యవధిలో రెగ్యులర్‌గా తన దృష్టికి తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌తో పాటు ఈ.ఎస్.ఎం.ఎస్. యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టులు ఏర్పాటు

మిగతా 3లో

## అర్చకులపై జరిగే దాడిని అరికట్టాలి

- బృందావనం గోపిచంద్



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం అర్చక సేవా సంఘం కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావే శంలో అర్చకులపై జరిగిన దాడిని ఖండించారు బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి బృందావనం గోపి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాల్గుణ పౌర్ణమి నాడు కాకినాడ శివాలయం లో పని చేసే అర్చకులు సాయి శర్మ, విజయ కుమార్ శర్మల పై వైసీపీ కార్పొరేటర్ చేసిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. దేవాలయ వ్యవస్థల పై అర్చకుల పైన రాజకీయనాయకుల దాష్టికాలు పెరిగి పోయాయని దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అర్చక సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావనం. శ్రీనివాసాచార్యులు,పరాశరం.రమేష్, వినుకొండ.సత్యం బాబు, నల్లూరి.పాంచజన్యం, స్వర్ణ.రాఘవ శర్మ ,శ్రీనివా సుల. భార్గవ,అనంత. చక్రవర్తి ,నల్లూరి. యోగానంద, దత్తాత్రేయ.శర్మ, ఫణి బాబు,దీవి.నరసింహ మూర్తి, నెమ లికంటి. హనుమంతురావు, కొలను.మోహన్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్యలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

బాపట్ల,మేజర్‌న్యూస్: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జల వనరులు, ప్రజల అవసరాలు, వాటి వినియోగంపై అనుబంధ శాఖల అధికారులతో బాపట్ల కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.వేసవి నేపథ్యంలో తాగునీటి అవసరాల కొరకు ఏప్రియల్ 8వ తేదీన సాగర్ నీరు విడుదల కానుందని తెలిపారు.విడుదలయ్యే నీటితో బాపట్ల జిల్లాలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నింటిని నింపాలన్నారు. నీటి కొరత ఉన్నందున నీటి చౌర్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సాగర్ కాల్వలకు నీరు విడుదలయ్యేలోగా మరమ్మత్తులు,లీక్ ల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.రక్షిత మంచినీటి పథకాల పనులు శరవేగంగా ముగించాలన్నారు. నాగార్జున సాగర్ కాల్వల కింద ఉన్న 131సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడానికి 0.443 టీఎంసీల నీరు విడుదల కానుందన్నారు.కృష్ణ పశ్చిమ డెల్టా కింద ఉన్న 52 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడానికి 0.16 టిఎంసిల నీరు విడుదలవుతుందన్నారు. అలాగే గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాలలోని చెరువులు నింపడానికి 0.05 టిఎంసిల నీరు వస్తుందన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తొలగించడానికి క్షేత్ర స్థాయిలో మరింత పక్కాగా ప్రణాళిక రూపొందించి నివేదిక అందించాలన్నారు. జల వనరులు అందుబాటులో లేని గ్రామాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు అందించే ఏర్పాట్లు అధికారులు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ప్రస్తుతం153 చేతిపంపులు చెడిపోయాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు లేని గ్రామాలలో బోర్లు వేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ నిధులు వినియోగించాలన్నారు. చెడిపో యిన బోర్లను సైతం మరమ్మతులు చేయాలని సూచి ంచారు. ప్రస్తుతం కొల్లూరు మండలంలోనే పది మీటర్ల మేర భూగర్భ జలాలు అడుగంటాయని కలెక్టర్ చెప్పారు. బోర్లు వేయడానికి అవకాశాలు లేని ప్రాం తాలలో ట్యాంకర్ల ద్వారా నీరు తరలించడంపై ప్రతిపా దనలు సిద్ధం చేయాలన్నారు. ట్యాంకర్ల ద్వారా తాగు నీరు రవాణా చేసే వాహనాలకు జిపిఎస్ యాప్ అనుసంధానిస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లాస్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్ డబ్ల్యూ ఏస్ ఎస్ఈ ఉంటారన్నారు.750 బ్లాక్ లుగా గుర్తించి పూర్తి స్థాయి పర్యవేక్షణ కొరకు మండల, పంచాయతీ స్థాయిలో కమిటీలు వేస్తున్నట్లు వివరించారు. మండలాల వారీగా నీటి లభ్యత, రానున్న అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం



వేమూరు నియోజకవర్గంలో 159 గ్రామాలు ఉండగా, 12 గ్రామాలు రక్షిత నీటి పథకంపై ఆధారపడ్డాయని మిగిలిన వాటికి బోర్లు, ఫిల్టర్ బెడ్ల ద్వారా నీరు అందుతుందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో 133 గ్రామాలు ఉంటే 93 గ్రామాలు బోర్ల పైన ఆధారపడ్డాయని వివరించారు. అద్దంకి నియోజకవర్గంలోని 101 గ్రామ పంచాయితీల్లోని ప్రజలకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, బోర్ల ద్వారా నీరందుతుందన్నారు. పర్చూరులో 143 గ్రామపంచాయతీలలో 83 ట్యాంకులు ఉండగా మిగిలిన వాటికి సాగర్, పంట కాల్వల ద్వారా నీరు వస్తుందన్నారు. చీరాలలో 63 గ్రామాలు ఉండగా ఒక గ్రామానికి నేటి సమస్య ఉందని, మిగిలిన వాటికి చెరువులు కాలువల ద్వారా నీరందుతుందన్నారు. చీరాల పట్టణానికి మూడు నెలల వరకు నీటి సమస్య లేదన్నారు. రేపల్లెలో గ్రామాలన్నీ కాల్వల పైనే ఆధారపడినట్లు వివరించారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎంపీ మాగుంట నివాసంలో మర్యాదపూర్వకంగా తాళ్లూరు మండల టిడిపి నాయకులు కలిశారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మండల మాజీ అధ్యక్షుడు శాగం కొండారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బడే తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు దర్శి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు షేక్ మేరా మోహిద్దీన్ సీనియర్ నాయకులు మెడగం వెంకటేశ్వర్ రెడ్డి, ఆదినారాయణ, లక్ష్మీరెడ్డి, సమర రాజు, సుబ్బారెడ్డి, యువ నాయకులు, బెల్లంకొండవారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్టా నరసింహారావు, సానే సురేష్, పేరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అన్నారు డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ.ఆమె కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ జిల్లా లెవెల్ అడ్వైజరీ కమిటీ, బాపట్ల డివిజన్ సబ్ డివిజనల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష నేరమని ఎవరైనా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అబార్షన్ చేయుటకు అనుమతి లేని హాస్పటల్ నందు అబార్షన్ చేసినట్లయితే వారు పిసిపిఎన్డిటి యాక్ట్ ప్రకారము శిక్ష అర్హులని ప్రతి అంగన్వాడి సెంటర్ కు వచ్చు గర్భిణీ స్త్రీలకు వాళ్ల కుటుంబ సభ్యులకు ఆడపిల్లల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఓ కోరారు. జిల్లాలోని రిజిస్టర్డ్ స్కాన్ సెంటర్ల వారు తప్పనిసరిగా ఫార్మ్ ఎఫ్ సంబంధించిన సైట్ నందు నమోదు చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఐ ఓ డాక్టర్ టీ వెంకటేశ్వర్లు, డిపిఎమ్ఓ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌజన్య బాపట్ల వైద్యశాల గైనకాలజిస్ట్ డాక్టర్ శాంతి వైష్ణవి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహేందర్ నాథ్, సపోర్ట్ ఎన్జీవో మహమ్మద్ ఖాన్, రోజ్ ఎన్జీవో ప్రసాద్, డిప్యూటీ డెమో బి.మరియమ్మ, హెచ్ ఈ ఆర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్:కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం కస్తూరీబాయి నగర్ లోని ప్రాథమిక పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు నోటుబుక్స్, పెన్ లు పంపిణీ చేసిన గ్రామస్తులు మాడా బుజ్జిబాబు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యారాలు అసోది పద్మశ్రీ ,అంగన్వాడీ కార్యకర్త పాలపర్తి నాగేంద్రమ్మ, విద్యా కమిటి చైర్మన్ పనసాల స్వప్న ,వైస్ చైర్మన్ మందపాటి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నవారిపాలెంలో సినీ రచయిత వెంకట్ ప్రచారం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్న వారి పాలెం గ్రామంలో ప్రముఖ సినీ రచయిత, వైసీపీ నాయకులు కోన వెంకట్ మంగళవారం నాయకులు ,కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మన బిడ్డల కోసం మన భవిషత్ కోసం మన బాపట్ల కరపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.ప్రసాద్ ,సుబ్బారావు , ఎంపీపీ యారం వనజ, మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు, ఎంపీటీసీ ఆసిఫ్ ఆలీ, కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్, అక్కల శ్రీనివాస రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నాగరాజు,అట్ల పెద్ద శ్రీనివాసరెడ్డి, బెనర్జీ ,షంషేర్ ,ఇస్సాకు ,మీరయ్య మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలసీదారుల వివరాలు ఈ నెల 31 లోపు సమర్పించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ ఏపీజీయల్ఐ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు పాలసీ దారుల ప్రయోజనాల కోసం ఏపీజీయల్ఐ సేవలను క్రమబద్ధీకరించి,పాలసీ వివరాలు, స్వీకరించిన చందాలు,తీసుకున్న లోన్ వంటి వివరాలు అప్డేట్ చేయడం జరిగిందని ఏపీసీపీయస్ఇఏ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ డేటా ధృవీకరణ మరియు నిర్ధారణ కోసం నిధి పోర్టల్,ఉద్యోగుల లాగిన్లో అందుబాటులో ఉంచడమైనదని, ముద్రించిన ప్రతులు డీడిఒ ద్వారా అందజేయడం జరుగుతుంద ని,ఉద్యోగుల పాలసీ డేటా కు సంబంధించి అన్ని సక్రమంగా ఉన్నాయని ధృవీకరించవలసిందిగా కోరడమైనదని పేర్కొన్నారు. ఏవైనా వ్యత్యా సాలు వున్నట్ల యితే,ఏప్రిల్ నెల 30 లోగా,పరిశీలన మరియు ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దడానికి అవసరమైన పత్రాలతో మెయిల్ ద్వారా ఏపీజీ యల్ఐ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని,గడువులోగా అందని చో అదే డేటాను ఖచ్చితమైనదిగా భావించబడతా యని రాష్ట్ర ప్రభుత్వ బీమా శాఖ కార్యాలయం డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా శాఖ, మంగళగిరి వారు తెలిపారని మురళీమోహన్ అన్నారు.

## పోలేరమ్మ గుడిలో భక్తి గీతాలాపన చేసిన విహెచ్పి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని పోలేరమ్మ గుడిలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో మణిద్వీప వర్ణన, దుర్గాదేవి భక్తి పాటలు పాడి అనంతరం రజని భక్తులకు శ్రీ రామకోటి పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో సింగారావు, అంగళకుదురు నటరాజన్, ఆలూరి నాగరాజు, గృహలక్ష్మి, లలిత, కళ, మాలతీ, వెంకట రమణ, శివ, ప్రమీల ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## మార్కెట్ ఆశీలు వసూళ్లకు వేలం పాట నిర్వహించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెంట్రి మార్కెట్ ఆశీలు వసూళ్లకు బహిరంగ వేలం పాట మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11:30 కు మున్సిపల్ కమిషనర్ బి శ్రీకాంత్ ప్రారంభించారు. గడిచిన మూడు సంవత్సరాల వేలం పాట ఆధారంగా సగటున 26,6600 తో సర్కారు వారి పాట ప్రారంభించగా ప్రధానంగా పాలపర్తి మంగమ్మ, పటాన్ ఆసిఫ్ ఖాన్ మధ్య పోటీ జరిగి పాలపర్తి మంగమ్మ 26 లక్షల 80,000 పాడగా పటాన్ ఆసిఫ్ ఖాన్ 26,81,000 కు పాడారు. ఆశీలు వసూలు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చామని వెల్లడించారు మున్సిపల్ కమిషనర్ బొజ్జ శ్రీకాంత్. 2024 ఏప్రిల్ ఒకటో తారీకు నుండి 2025 మార్చి 31 వరకు వసూళ్లు చేసుకోవచ్చని తెలిపారు. తద్వారా ఈ వేలం పాటలో బాపట్ల పురపాలక సంఘానికి 26 లక్షలు ఆదాయం వస్తుందని తెలియజేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరం కంటే అదనంగా 16000 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సుబ్బారావు, ఆర్ ఐ ఇమామ్, శివరాం మున్సిపల్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### భవిష్యత్తుపై భరోసాతోనే

## వైసీపీలోకి చేరికలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైసీపీ కార్యాలయం, వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం కొత్తకోట పంచాయతీకి చెందిన 150 కుటుంబాలు టీడీపీని విడి వైసీపీ పార్టీలో చేరారు. వారికి కెపి నాగార్జున రెడ్డి వైసీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ విజయానికి అన్నీ రంగాల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తుపై భరోసాతోనే వైసీపీలోకి చేరికలు, గిద్దలూరులో టీడీపీ పార్టీ ఖాళీ అవ్వడం ఖాయం అని అన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఇబ్బంది రానివ్వొద్దు

**– 8న జిల్లాకు విడుదలైయ్యే సాగర్ జలాలు చోరికి గురికాకుండా గట్టి నిఘా పెట్టాలి**

**– జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ వేసవిలో త్రాగు నీటికి ఇబ్బంది తలెత్తకుండా అందుబాటులో వున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకునేలా సమగ్ర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వ యంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఇందు కోసం మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 8వ తేదీన సాగర్ నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నదని, ఐదు రోజుల తరువాత ఈ నీళ్లు జిల్లాలోకి ప్రవేశిస్తాయని ఇరిగేషన్ అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఈ నీళ్లు చోరీకి గురికాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ సిబ్బందితో పహారాకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడతానని చెప్పారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను వీలైనంత త్వరగా నింపడంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో చేతి పంపుల మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని, ఈ దిశగా 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. డి.పి.ఓ, జడ్పీ సి.ఈ.ఓ సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నిధులను ఖర్చు చేస్తున్న తీరును ప్రతి 15రోజులకు ఒకసారి సమీక్షించాలని వారిని ఆదేశించారు. చేతిపంపుల స్థితిగతులపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ప్రతి వారం రిపోర్టు తెప్పించుకోవాలని చెప్పారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజలకు 'గ్రామ జల సంఘాల'లోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ , డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేసి భూగర్భ నీటి మట్టం పెరిగేలాగా పనులు చేపట్టాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఎక్కడా వాల్టా చట్టం ఉల్లంఘన జరుగకుండా చూడాలని ఆయన చెప్పారు. మంచి నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకర్లపై రాజకీయ పార్టీల, నాయకుల ఫోటోలు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్న ప్రాంతాలలో వాటర్ ఆడిటింగ్ పక్కాగా ఉండాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈసమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, డి.ఆర్.డి.ఏ పి.డి వసుంధర, డ్వామా పి.డి అర్జున్‌రావు,డి.పి.ఓ. ఉషారాణి, జడ్‌పి సిఈఓ మాధవి, ఒంగోలు, ఇతర మున్సిపాలిటీల కమిష నర్లు, పబ్లిక్ హెల్త్ ఆర్.డబ్ల్యు. ఎస్ ఈ.ఈ.లు, ఏ.ఈ.లు, ఏ.పి.సి.పి.డి.సి. ఎల్.లు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభ పట్టే చర్యలను కట్టడి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** చేసిన పరిధిలోని పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు ప్రతిరోజూ వీటిని తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి. బృందాలు కూడా మరింత చురుగ్గా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా, తనిఖీలు, ఎన్నికల సంబంధిత ఇతర విధులలో రెవెన్యూ సిబ్బందిని కూడా కేటాయించాలని ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు ఈ సందర్భంగా కలెక్టర్ను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఆయా ప్రాంతాలను బట్టి రెవెన్యూ, అటవీ శాఖల సిబ్బందిని కేటాయిస్తామని చెప్పారు. మాజీ సైనికుల సేవలను కూడా వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ దిశగా త్వరలోనే మాజీ సైనికుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, ఏ.ఎస్.పి. శ్రీధరరావు, డి.టి.సి. సుశీల, ఎల్.డి.ఎం. అబ్దుల్ రహీం, సెబ్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, ఆదాయపన్ను, ఆడిట్, జి.ఎస్.టి. విభాగాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రజలలో అవగాహన కల్పించడానికి రూపొందించిన పోస్టర్లను కలెక్టర్, డి.ఆర్.ఓ. ఏ.ఎస్.పి.లు, జి.ఎస్.టి. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

## ఎన్నికల కోడ్ అతి క్రమిస్తే చర్యలు తప్పవు

**ముగ్గురు అధికారులకు సోకాజ్ నోటీసులు**

**అధికారుల సమావేశంలో దర్శి ఆర్.ఓ**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ అతి క్రమిస్తే చర్యలు తప్పవని దర్శి అసెంబ్లీ ఎన్నికల అధికారి యం.వి.ఎస్ లోకేశ్వరరావు అన్నారు. ముండ్లమూరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ నిర్లక్ష్యం వహించి ఉద్యోగాలు పోగొట్టుకోవద్దు అని, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నవద్దని అన్నారు. అతిక్రమించి రాజకీయ సమావేశాలలో పాల్గొంటే చర్యలు తప్పవన్నారు. అన్ని మండలాల కంటే ముండ్లమూరు మండలం నుండి ఎక్కువ ఫిర్యాదు లు అందయని తెలిపారు. సి.విజిల్‌లో కూడ ఎక్కువ పిర్యాదులు అందుతున్నాయన్నారు. ముగ్గురు అధికారులు కు సోకాజ్ నోటీసు లు అందచేయమని యంపిడిఓ ను ఆదేశించారు. సింగన్న పాలెం గ్రామం లో రైతు భరోసా కు వైకాపా రంగులు వేశారని సి. విజిల్ యాప్ లో పిర్యాదు చేసారని, తొలగించాలని ఆదేశాలు జారీ చేసినప్పటి కి తొలగించకపోవటంతో వి.ఆర్.ఓ, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంరక్షణ అధికారికి సోకాజ్ నోటీసులు అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధు బాబు, యంపిడిఓ శంకర్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'గుడ్‌న్యూస్' అంధులకు నూతన వస్త్రాలు బహుకరణ

**అతిథిగా హాజరైన దళిత ఉద్యోగుల సంఘం నేత విజయ భాను**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని లంబాడి బొంకలోని గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ వారి అంధుల పాఠశాలలోని సుమారు 30 మంది అనాథ అంధ బాల, బాలికలకు ఈస్టర్ పండగ సందర్భంగా చేబ్రోలు ధనరాజు, నిర్మలాదేవి గార్ల నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈదర విజయభాను ముఖ్య అతిథిగా విచ్చేసి అనాథ అంధుల పాఠశాల నిర్వాహకులు స్వర్ణ మోహనరావు చేయుచున్న సేవ భావాన్ని కొనియాడారు. అనంతరం పిల్లల యోగక్షేమాలు, చదువు భోజన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. పిల్లలు ఇక్కడ విద్యతో పాటు అన్ని వసతులు బాగావున్నాయని మోహనరావు మమల్ని కన్నా బిడ్డాలుగా చూసుకుంటున్నారని, దాతలు దయార్ద హృదయలు మాకు సానుభూతి తెలపక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ యానికు మార్గరేట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ టి. సుమతి రిటైర్డ్ టీచర్, పూలగూర జయశీలరావు, రిటైర్డ్ లెక్చరర్ అంధుల పాఠశాల నిర్వాహకులు స్వర్ణ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగురాలికి కుట్టు మిషన్ బహుకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కర్నూల్ రోడ్‌లో ఉన్న గుడ్ న్యూస్ అందుల పాఠశాలలో వికలాంగురాలు జమ్మలమూడి దానమ్మకు కుట్టు మిషన్ బహూరించారు. దాత దారా శ్యాం సుధాకర్ దీప్తి వాళ్ళ కుమారుడు జన్మదిన సందర్భంగా ఈ మిషను అందజేశారు. ఈ కార్యక్రమంలో పులగూర చేసి రావు, రిటైర్డ్ ప్రభుత్వ లెక్చరర్, నవరత్నం, లెక్చరర్, పాఠశాల నిర్వాహకులు స్వర్ణ మోహన్‌రావు, దానమ్మ, సత్య, ఉమా, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సోలార్ టు వీలర్ ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించిన క్విజ్ విద్యార్థి

**- అభినందించిన ఛైర్మన్ కల్యాణ్ చక్రవర్తి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్విజ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు గేర్డ్ ఆధారిత సోలార్ 2 వీలర్ ఎలక్ట్రిక్ వెహికల్‌ను రూపొందించారు. ఈ ఎలక్ట్రిక్ వాహనం ప్రత్యేక లక్షణాలు రివర్స్‌తో సహా గేర్ ఆధారిత ఈవి, దీని వలన వినియోగదారు వారి సంతృప్తికరమైన స్పీడ్ రేంజ్‌లలో డ్రైవ్ చేయవచ్చు ఈవి హైబ్రిడ్, సోలార్, బ్యాటరీ కారణంగా ఎండ రోజులలో నిరంతరం పని చేస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో ఉపయోగించిన సాంకేతిక వివరాలు ఈ ప్రాజెక్ట్‌లో ఉపయోగించిన సాంకేతిక లక్షణాలు 48 వి డిసీతో బిఎల్‌డిసీ మోటార్, స్పీడ్:450ఆర్, పవర్-800డబ్ల్యు, 13.5ఏ, 48 వి డిసీ, 35 ఏ 1000డబ్ల్యుతో తక్కువ ధర స్పీడ్ కంట్రోలర్ 48 వి, 20 ఏహెచ్‌తో లిథియం అయాన్ బ్యాటరీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి మౌళి చంద్ర మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ చేశారు. విద్యార్థులను చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కళ్యాణ్ చవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. గాయత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ వైపీ హనుమంతరావు అభినందించారు.

## చీరాల టిడిపి అసెంబ్లీ సీటు కొండయ్యకి కేటాయింపుపై హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ చీరాల అసెంబ్లీ అభ్యర్థిగా ఎంఎం కొండయ్య యాదవ్‌ని ప్రకటిం చినందుకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకి ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షులు చిరుమామిళ్ళ గోపీకృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా గోపీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని యాదవ సొదరులందరూ కలసికట్టుగా పనిచేసి ఎంఎం కొండయ్య యాదవ్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు తన జన్మదిన సందర్భంగా చీరాలలో ఈసారి తెలుగుదేశం అధికారంలోకి వస్తే ప్రకాశం జిల్లాలో యాదవులకు ఒక ఎంఎల్‌సీ పదవి ఇస్తానని చెప్పారని కానీ ఇవ్వలేదని ఈసారి అధికారంలోకి వస్తే తప్పకుండా ఆ మాట నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే ఉమ్మడి జిల్లాలో కందుకూరు, కనిగిరి నియోజకవర్గాలను యాదవులకు కేటాయించిన వైఎస్‌ఆర్సీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి కూడా యాదవ జేఏసీ తరపున ధన్యవాదములు తెలియజేశారు.

## శింగరకొండలో శ్రీరామ్ హాస్పటిల్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 69వ వార్షిక తిరునాళ్ల సందర్భంగా తిరునాళ్లకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శింగరకొండ గుడి దగ్గర నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హాస్పటిల్ అధినేత డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు పగలు, రాత్రి నిరంతరం జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రాథమిక వైద్యం అందించారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. 600 మందికి పైగా భక్తులు సద్వినియోగం చేసుకున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ వైద్య నిపుణులు డా. కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మేనేజర్ దాసరి సుధాకర్, రవి, నాగరాజు, స్వర్ణలత, కృష్ణ వేణి, సునీత, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి భక్తుల సౌకర్యార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డా. చాపల వంశీ కృష్ణని, శ్రీరామ్ హాస్పిటల్ సిబ్బందిని ఆలయ ఈఓ సుభద్ర ప్రత్యేకంగా అభినందించారు.



## పరిచయ వేడుకలో కేపీ నాగార్జున రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదలకొండపల్లె గ్రామ పంచాయతీలోని ముఖ్య నాయకులాతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేపి నాగార్జున రెడ్డి, ఎంపీపీ కడప లక్ష్మీ, వైస్ ఎంపీపీ బండారి నోవెల్, గిద్దలూరు వైకాపా నాయకుడు కడప వంశీధర్ రెడ్డి, గిద్దలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ బి.ఓబుల్ రావు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, రాచర్ల మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ సి.ఆర్.ఐ మురళి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాల్గొన్నారు.

## పోతల ప్రభాకర్ తండ్రికి సీపీఐ నేతలు ఘన నివాళి





పామూరు, మేజర్‌న్యూస్: సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతల ప్రభాకర్ తండ్రి సిపిఐ సీనియర్ సభ్యులు పోతల తిరుపాలు (70) మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. మృతి చెందారన్న విషయం తెలుసుకున్న సిపిఐ నేతలు మంగళవారం మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, నాయబా, నరసింహారావు, రాగిపాటి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## 408 మంది రోగులకు వైద్య పరీక్షలు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న 408 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీచేశారు. మెరుగైన వైద్యం అవసరమున్న 10 మందిని గుర్తించి ఉన్నత వైద్యం కోసం రిఫర్ చేశారు. గుండె జబ్బులున్న ఆరుగురికి ఈసీజీ తీసి పరీక్షించారు. 21 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ అవసరమున్న ఇద్దరిని కార్పొరేట్ వైద్యశాలకు రిఫర్ చేశారు. ఆరోగ్య సురక్ష ప్రోగ్రాంలో వైద్యులు ఎం. రత్నకుమారి, సౌమ్య, జి. తులసి రాజేశ్వరి, మంజూషలు పాల్గొని పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సి సిహెచ్ఓ ఎస్. బాబురావు, నగరం సచివాలయ కార్యదర్శి డి. అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు జి. త్యాగరాజు, టి. కోటేశ్వరమ్మ, కె. స్వర్ణలత, వైద్య, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వసతులు లేని జగనన్న కాలనీ

- కాంట్రాక్టర్లుగా అవతారమెత్తిన వైసీపీ నాయకులు.
- లబ్ధిదారులకు కుచ్చుటోపి
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని జగనన్న కాలనీలో ఎటువంటి వసతులు కల్పించకుండా గృహ నిర్మాణాలు ప్రారంభించే వరకు అధికారులు లబ్ధిదారులను అనేక ఇబ్బందులు పెట్టారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా విమర్శించారు.గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పోరుబాట-10 కార్యక్రమాన్ని టిడిపి, జనసేన,బిజెపి కూటమి శ్రేణులతో నిర్వహించారు.పార్టీ కార్యాలయం వద్ద నుండి మిత్రపక్షాల శ్రేణులు స్థానిక జగనన్న కాలనీకి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులైన రోడ్లు,నీళ్ళు,మురుగునీరు పోయే మార్గాలు లేవని,మె రకలు కూడా వేయలేదని,గతంలో కొద్దిగా మెరకలు తోలి అధికార పార్టీ నాయకులు లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు.పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణ ఆశలు లేకుండా చేసిన దుస్థితి ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. మౌలిక సదుపాయాలు లేక కొంతమంది స్థలాలను అమ్ముకోవడం కూడా జరిగిందన్నారు.ఇళ్ళు నిర్మించుకోకపోతే,పట్టాలు రద్దు చేస్తామని అధికారులు లబ్ధిదారులను బెదిరిస్తే,కట్టుకోలేక చేతిలో డబ్బులు లేక కాంట్రాక్టర్లను ఆశ్రయించి నాణ్యతలేని నిర్మాణాలతో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు బేస్మెంట్ వరకు వేసి ఆపేసుకున్నారన్నారు. కాలనీలో ఇప్పటివరకు జరిగిన 443 ఇళ్ల నిర్మాణాలలో 413 ఇళ్ళు కేవలం బేస్మెంట్ నిర్మాణంతోనే ఆగిపోయాయని, కేవలం 19 ఇల్లు పూర్తికాగా,10 ఇళ్ళు స్లాబ్ దశలో ఆగాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో పేదల ఇల్లు ఎప్పుడు కట్టాలి,కాలనీలో మెరకలు ఎప్పటికీ తోలుతారు, ఊళ్లకు,ఊళ్ళు నిర్మాణం చేశామని చెప్పుకునే అధికార పార్టీ నేతలు ఈ కాలనీలో ప్రజలు ఎప్పుడు కాపురాలు చేస్తారు? ఇళ్ళు కట్టేది ఎప్పుడు? పై నుంచి కింది స్థాయి వరకు అంతా అవినీతిమయంగా ఉందన్నారు. కాంట్రాక్టర్లు ఒక్కో బేస్మెంట్ నిర్మాణానికి ఖర్చుపెట్టినది రూ 31వేలు.ప్రజాసేవ పేరుతో కాంట్రాక్టర్ లు మిగులుచుకున్న లాభం రూ 13 వేల 750లు అని సాయిబాబా పేర్కొన్నారు.కాంక్రీట్ పనిలో ఒక మిల్లర్(కుండ)కు నాణ్యతా ప్రమాణాలలో వాడవలసిన మెటీరియల్ ఒక కట్ట సిమెంట్ కు,కంకర 6 బొచ్చలకు బదులు 8 బొచ్చెలు,ఇసుక 5 బొచ్చెలకు బదులు 7బొచ్చెలు వాడి నాణ్యత లేకుండా బేస్మెంట్లునిర్మాణం జరిగిందని,ఆ బేస్మెంట్ నిర్మాణాలన్నీ పడిపోతున్నాయని సాయిబాబా పేర్కొన్నారు.జగనన్న కాలనీకి మొత్తం ఇళ్ల స్థలాలు 1174 కేటాయించగా, అందులో 104 న్యాయస్థానం పరిధిలో ఉన్నాయన్నారు.మొత్తం మంజూరైన ఇళ్ల సంఖ్య 1058 కాగా వివిధ కారణాలతో 345 ఇల్లు రద్దు చేయబడ్డాయన్నారు.మొత్తం ప్రారంభించిన ఏళ్ళు 443,పూర్తి చేసిన ఇల్లు 19,స్లాబ్ వరకు వచ్చినవి 10 ఇల్లు మాత్రమేనని సాయిబాబా తెలిపారు.ఈ కాలనీ మొత్తం ఆరు అడుగుల పైన మేరక వేసి,ఆపై రోడ్లు నిర్మాణం చేస్తే కానీ గృహనిర్మాణదారులకు నివాసయోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర రావు,జనసేన నాయకులు యర్రంశెట్టి శ్రీనివాసరావు,వై శ్రీనివాసులు,బిజెపి నాయకులు యాకాత్ అలీబేగ్, టిడిపి నాయకులు డొక్కు శ్రీనివాసరావులు, కంభం సుధీర్,వూట్ల వెంకటేశ్వరరావు,పునుగుపాటి పున్నారావు, కొలుసు పోతురాజు,వేల్పూరి వెంకట్రావు,శంషుద్దీన్, ఆదిన బసవ పున్నయ్య,బుజ్జి,జంగం శ్యాంసన్,ఇర్ఫాన్ బేగ్,పోకూరి సురేంద్ర,ఎర్రంశెట్టి శంకర్,వేల్పూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి. సబ్ ప్లాన్ శిక్షణను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ౖతులు అధిక దిగుబడులు సాధించవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాస రావు అన్నారు. ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఎస్.సి. సబ్ ప్లాన్ క్రింద వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన రైతు విజ్ఞాన యాత్ర సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎస్.సి. సబ్ ప్లాన్ ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, మెళుకువలను ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం నేర్పించడం జరుగుతుందన్నారు. రైతులు ఇక్కడ నేర్చుకున్న విజ్ఞానాన్ని ఆచరిస్తే ఉత్తమ ఫలితాలను పొందుతారన్నారు.ఈ రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా రైతులను వివిధ పరిశోధన స్థానాలకు తీసుకెళ్లడం జరిగిందని, వారికి వరి పరిశోధన స్థానంలో మేలైన సాగు పద్ధతుల గురించి శిక్షణ ఇవ్వబడిందనిన్నారు. డా. ఎన్.టి. ఆర్. కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పాలు, పాల పదార్థాలు మరియు చిరు ధాన్యాలను వాడుకునే పద్ధతుల గురించి వివరించబడిందని, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవసాయంలో వాడుకోదగిన నూతన పరికరాల గురించి తెలియజేయబడిందని, ఆ పరికరాల ద్వారా అపరాలు, చిరుధాన్యాలు, వరిని ప్రాసెస్ చేసే విధానంలో శిక్షణ ఇవ్వబడిందన్నారు. అంతే కాకుండా పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ లో కోత అనంతర పరిజ్ఞానం గురించి, రవి గార్డెన్స్ లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గురించి అవగాహన కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ విభాగాధిపతి డా.ఎం.సి.ఓబయ్య, డా. ఎం. రమాదేవి,డా. కె.సుశీల, ఎం.ఎస్.సి., పి.హెచ్.డి. మరియు వ్యవసాయ జర్నలిజం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల పై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: శివాలయ అర్చకులపై దాడి అమానుషమని దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని బ్రాహ్మణ సంక్షేమ సమైక్య సభ్యులు సివి మోహన్ రావు ఖండించారు. కాకినాడ శివాలయంలో సోమవారం రాత్రి విధులు నిర్వహిస్తున్న అర్చకులపై కాకినాడ మాజీ కార్పొరేటర్ పరుష పదజాలంతో దూషిస్తూ అర్చకులపై చేసిన దాడికి నిరసన తెలిపారు. ఈ మేరకు నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సివి మోహన్ రావు మాట్లాడుతూ కాకినాడకు చెందిన మాజీ కార్పొరేటర్ శివాలయంలోనికి వచ్చి తను ఇచ్చిన పాలు శివలింగంపై సరిగా పోయలేదని గర్భగుడి వద్ద విధులు నిర్వహిస్తున్న అర్చకులు వెంకట సత్య సాయి పై దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆలయంలోనే ప్రక్కన ఉపాలయంలో పనిచేస్తున్న సహాయ అర్చకులు మద్దిరాల విజయ్ కుమార్ అడ్డురాగా అతనిని అసభ్య పదజాలంతో దూషించి చేయిజేసుకోవటం దుర్మార్గమన్నారు. అర్చకులను బెదిరించి, కొట్టిన మాజీ కార్పొరేటర్ చందర్రావు మీద వెంటనే చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. అర్చకులకు సరైన రక్షణ కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముదస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిందితురుపై చర్యలు తీసుకునే వరకు ఆలయాలలో పౌరోహిత్యం ఆపివేస్తామని ఆలయాలను మూసివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో కొట్టూరు పూర్ణచంద్రరావు, అగస్త్య, చావలి సురేష్ శర్మ, నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేసిన పట్టణ ఆదర్శ వేదిక



రేపల్లె, మేజర్‌న్యూస్: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్నేహ సంబంధాలతో కలిసి మెలిసి ఉండాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు సోమవారం పవిత్ర రంజాన్ పురస్కరించుకొని ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు పట్టణ ఆదర్శంగా ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో ఇఫ్తార్ అందజేశారు .ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు కులమతాలకు దూరంగా ఉంటూ సమాజంలో స్నేహ సంబంధాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. మతాను సార పండుగలకు ఒకరినొకరు గౌరవించుకుంటూ వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక నాయకులు నటరాజ్ వర్మ ,మోహనరావు, రవి ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## 335 మందికి వైద్య పరీక్షలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు.ఈ శిబిరంలో పి హెచ్ సి వైద్యులు గోపీనాథ్,డాక్టర్ వెంకట సుబ్బారావు, డాక్టర్ రాధాకృష్ణలు పాల్గొని 335 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో ముగ్గురుకు మెరుగైన వైద్యం కోసం రిఫ ర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల కల నెరవేరాలంటే మళ్ళీ జగనన్న రావాలి: కోన రఘుపతి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మహిళల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, పేదల కల నెరవేరాలంటే మళ్లీ జగనన్నే రావాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి అన్నారు. రెండవ రోజు ప్రచారం ప్రారంభించిన కోన బాపట్ల మండలం పరిధిలోని పూండ్ల, గోపాపురం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వారికి కరపత్రాలను అందజేసి జగనన్న పాలనలో మహిళల కోసం చేయూత, డ్వాక్రా రుణమాఫీ ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేదవాడి గడప వద్దకే సంక్షేమం తీసుకువెళ్లి పరిపాలన అందిస్తున్నారన్నారు. బాపట్ల అసెంబ్లీ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మీ మద్దతు, ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరారు. మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, పూండ,గోపాపురం గ్రామ పెద్దలు, నాయకులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మం డల కేంద్రమైన నిజాంపట్నం మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ అన్ని గ్రూపులకు ప్రవేశం కలదని, ఆసక్తిగల విద్యార్థులు తమ దరఖాస్తులను హెచ్‌టిటిపి:// ఎంజెపిఏబీసీ డబ్ల్యుఆర్ఈఐఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల31వ తేదీలోపు నమోదు చేసికోవాలన్నారు. దరఖాస్తు రుసుము రూ.250లుగా నిర్ణయించామని, ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్లు 9866559636, 8985299198, 08648-257972లలో సంప్రదించాలని నాగమల్లేశ్వరరావు కోరారు.

## అల్లా మార్గాన్ని అనుసరించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రజలందరూ శాంతి,సహనాన్ని కలిగి ఉండాలని,దానగుణం అలవాటు చేసుకోవాలని, సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని,అల్లా చెప్పిన మార్గాన్ని అనుసరించాలని ముస్లింమైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్,కార్యదర్శి మహమ్మద్ సలీం అన్నారు.మంగళవారం భట్టిప్రోలు-అద్దేపల్లి గ్రామ పరిధిలో నున్న షాదీఖానా నందు రంజాన్ మాస పర్వదినం సందర్భంగా ఇఫ్తార్ విందును సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ ఎప్పటికీ గెలుస్తాయని, పేదవారి పట్ల దయతో ఉండాలని,అబద్ధం ఆడకూడదని, మోసం చేయకూడదని చెప్పిన అల్లా బాటలో మనమంతా పయనించాలని,ముస్లిం సోదరులు అందరూ ఐకమత్యంగా ఉండాలని అన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీ సోదరులు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేయటం ప్రశంసనీయమన్నారు.ఈ విధమైన దైవచింతన కలిగిన మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే అవకాశం తమ సమితికి దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్య క్రమంలో ప్రెసిడెంట్ ఇస్మాయిల్ బేగ్,కార్యదర్శి ఎండి సలీం, ఎండి సోహెల్, ఇర్ఫాన్ బేగ్,కరిముల్లా బేగ్,బషీర్ ఖాన్, ఎండి సమీర్,హాఫీజుల్లా,అక్బర్ బేగ్,బాజీ బేగ్, భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాలలోని పలువురు ముస్లిం సోదరులు, ముస్లిం సంఘ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడికూటమి గెలుపు లక్ష్యంగా పనిచేయాలి: వరికూటి నాగరాజు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడిప్రభుత్వం అధికారం లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని కనిగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వరికూటి నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక జనసేన కార్యాలయంలో జనసైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని టిడిపి జనసేన బిజెపి నాయకులతో కలిసి సమన్వయంగా కష్టపడి పనిచేసి వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ గురించి వివ రించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయు డు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఉమ్మడిప్ర భుత్వం అధికారం చేపట్టే విధంగా జనసైనికులు కృషిచే యాలని అదే విధంగా నూతన ఓట్లు నమోదు, 85సంవ త్సరాల వయస్సు పైబడిన వారిని గుర్తించి 12డి నమో దుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వరికూటి నాగరాజు, మాదాసు రమేష్, షేక్ రహిముల్లా, మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా, వి.సుబ్బారాయుడు, సునీల్ కుమార్, మురళీకృష్ణ యాదవ్, హరిక్రిష్ణ, పార్ల రాంబాబు, మౌలయ్య, సాయి, మల్లి పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలపై రాజకీయ పార్టీలకు అవగాహన



రేపల్లె మేజర్ న్యూస్: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఉపేక్షించేదిలేదని, ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే చర్య లు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధి కారి హేలా షారోన్ హెచ్చరించారు. మంగళవారం ఎన్నికల నియమ నిబం ధనలపై రాజకీయ పార్టీలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల తేదీలు ప్రకటించడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టం చేసామన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు. అభ్యర్థులు ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. ఇంటింటి ప్రచారం, ర్యాలీలు మీటింగులు పెట్టుకునేందుకు సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద అనుమతులు తీసుకోవాల న్నారు. పాంప్లెట్లు, బ్యానర్లు ,పోస్టర్లు హోర్డింగులు ఏర్పాటు విషయంలో అనుమతులు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్లతోపాటు రోడ్లపై పెట్టే సభలు సమావేశాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. వాలంటరీలు ఎన్నికల విధులు దూరంగా ఉండాలని సూచిం చారు. నిబంధనలు పాటించకుం డా ఒక రాజకీయ పార్టీ వైపు ప్రచా రంలో పాల్గొన్న ,పాంప్లెట్లు పంచిన ,ఇంటింటి ప్రచారం నిర్వహించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే నియోజకవర్గంలోని చెరుకుపల్లిలో ముగ్గురు వాలంటీర్లను నిజాంపట్నం మండలంలో ఒక వాలం టీర్ను విధుల నుంచి తొలగించా మన్నారు. వాలంటరీలు ఆన్లైన్ లో గ్రూపులను ఏర్పాటు చేసి రాజకీయ ప్రచారం చేయటం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రతి ఒక్కరు సువిధ పోర్టల్ ను ఉపయోగించుకొని అనుమతులు పొందాలని తెలిపారు. ఎన్నికల కోసం తాత్కాలిక పార్టీ కార్యాల యాలను పోలింగ్ స్టేషన్కు రెండు వందల మీటర్ల దూరంలో ఏర్పాటు చేయకూడదని, ప్రైవేట్ స్థలాలలో, పాఠశాల సమీపంలో, ఆధ్యాత్మిక ప్రాంతాల కు దగ్గరగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. నిబంధనలు పాటించ కుండా కార్యాలయాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పు వన్నరు . బైక్ ర్యాలీలకు అను మతులు తప్పనిసరి చేశారు. కేవలం 10 బైకులకు మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు షో నిర్వహిం చేటప్పుడు రిటర్నింగ్ అధికారి అను మతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఆ కార్యక్రమంలో ఎన్ని వాహనాలు వాడుతున్నది ఎంతమంది ప్రజలు వస్తారనే విషయాన్ని ముందుగానే తెలియజేయాలని సూచించారు. పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యా ర్థులను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు లౌడ్ స్పీకర్లను ఉదయం ఆరు గంటల లోపు రాత్రి పది గంటల తర్వాత ఉపయోగించకూడదని హెచ్చరిం చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి 24/7 కార్యాల యంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసుకోవాలని సూచించారు. సివిజన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సివిజన్ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. ఇతర సమాచారం కొరకు ఫిర్యాదుల కొరకు ఆర్.ఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులు ఇతర సమస్యలపై 08648 293795 నంబర్ను సంప్రదించాలన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఏ శాఖపైనైనా ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద వివిధ రిజిష్టర్డ్ లబ్దిదారులకు యదావిధిగా ఉపాధి పనులు కల్పించవచ్చని చెప్పారు.

## చంద్రబాబు రోడ్ షో ను విజయవంతం చేయాలి: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్డు షోను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కార్యకర్తల సమావేశం మల్లాది రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ ఆదివారం సాయంత్రం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపల్లె పట్టణం లోని నెహ్రూ సెంటర్ మీటింగులో పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు,బాపట్ల పార్లమెంటరీ యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కందుల వెంకటేశ్వరరావు, క్లస్టర్ నెంబర్ 10 ఇంచార్జ్ ఎం ఆర్ కె మూర్తి, క్లస్టర్ నెంబర్ 9 ఇంచార్జ్ ఉయ్యూరు శివ కృష్ణ, తెదేపా టౌన్ అధ్యక్షులు నాగుల పున్నారావు, జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గోగినేని వసుధ, రేపల్లె నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు ఆలపాటి వెంకటలక్ష్మి, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మొహమాటం పృధ్వి, బిజెపి ఆర్.టి.ఐ కన్వీనర్ కందుల చంద్రమౌళి, నాగుల తిరుపతిరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, గాదె సాంబశివరావు, దాసరి రమణ మాస్టర్, మండవ తాతాజీ, సొంటి కోటయ్య, లచ్చి రామారావు, తాత సీతయ్య, నాగుల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జోన్ చైర్మన్‌గా డాక్టర్ జోబ్ దానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ కౌన్సిల్ గుంటూరు నెల్లూరు, ప్రకాశం, మూడు జిల్లాల జోన్ చైర్మన్‌గా మార్కాపురం పట్టణానికి చెందిన డాక్టర్ జోబ్ దానంను సోమవారం రాత్రి ఆ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఆర్.జాన్ రాజు నియామక పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకై సామాజిక న్యాయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ విద్యా సంస్థల అధినేత మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, ప్రముఖ న్యాయవాది పి.ఎల్.పి. యాదవ్, ఫాదర్ మంచా ఏలియా, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్, జీసస్ కాల్స్ మేనేజర్ రెవరెండ్ కె.వరప్రసాద్, హ్యూమన్ రైట్స్ స్టేట్ లీడర్ జి.రత్నబాబు, కలవకూరి రాజు కుమార్, బోస్ తదితరులు పాల్గొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర సాయుధ బలగాలతో కవాత్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలలోని కనిగిరి డిఎస్పి రామ రాజు, పామూరు సిఐ రామ్ నాయక్ కనిగిరి సీఐ బి.వెంకటేశ్వర్లు, వెలిగండ్ల ఎస్ఐ ఎం.శివ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి వెలిగండ్ల బస్టాండు సెంటర్ యందు ప్రజలకు ఎన్నికల కోడ్ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కలగజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నాడు ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పామూరు సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా మతతత్వాలను అలానే మనుషులను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా పోస్టు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వారన్నారు. వెలిగండ్ల ఎస్ఐ శివ మాట్లాడుతూ ఈ కవాతు భయపెట్టే విధంగా కాకుండా ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంగా ఎన్నికల కోడ్ సమయంలో కేసులు నమోదైతే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయటం జరుగుతుంది. రాగదేశాలకు పోకుండా పలు జాగ్రత్తలు పాటించాలని మా పోలీసు వారికి సహకరించాలని వారు అన్నారు. వెలిగండ్ల మండల ప్రజలందరూ మునుపెన్నడు లేని విధంగా కేంద్ర సాయుధ బలగాల చేత కవాతు నిర్వహించి వాటి వివరాలను వివరించి అవగాహన కల్పించినందుకు పోలీసు వారి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ అచ్చిరెడ్డి శ్రీను, వెంకట్ బాషా, హోంగార్డ్స్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మండలంలో పోలీస్ కవాతు



వేటపాలెం, మేజర్‌న్యూస్: కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా పోలీసులు సంయుక్తంగా బాపట్ల జిల్లా చీరాల రూరల్ సర్కిల్ పరిధిలోని రామాపురం, కటారి వారిపాలెం గ్రామాలలో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఈ కవాతు నిర్వహించారు. అనంతరం రెండు గ్రామాలలోని ప్రజలతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఏదైనా గ్రామంలో గాని, ప్రదేశంలో గానీ గొడవలు, శాంతి భద్రత సమస్యలు తలెత్తినప్పుడు ఆ ప్రదేశాలలో ప్రశాంతమైన వాతా వరణం నెలకొల్పడానికి పోలీస్ శాఖతో పాటు కేంద్ర సాయుధ బలగాలు కూడా విధులు నిర్వహి స్తాయ న్నారు. ఎక్కడైతే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందో (లేదా) గతంలో ఏవైనా గొడవలు జరిగి ఉంటే అటువంటి గ్రామాలలో సాయు ధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ గ్రామాలలో గత సంవత్సరం గొడవలు జరిగాయని, వాటిపై కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను అరెస్టు కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జరి గిన గొడవలను మనసులో పెట్టుకొని మరల ఎవరైనా గొడవలకి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామ న్నారు. అటువంటి చర్యలు జరగకూడదని ముం దస్తుగాహెచ్చరి స్తున్నామన్నారు.రానున్న రోజుల లో ఎవరు కూడా గొడవలు పడకుండా ప్రశాం తమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాల న్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజ లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీతో పాటు బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బ్రిజ్ కిషోర్ నేగి, చీరాల డిఎస్పి బి..ప్రసాద్ రావు, బిఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, అధికారులు రామాపురం, కటారివారిపాలెం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## దామచర్ల జనార్ధన్‌ను కలిసిన ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, జనసేన



పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లను ఒంగోలులో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు. రానున్న ఎన్నికలలో సైకో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు ఎన్నికలు పూర్తయ్యే వరకు కష్టపడాలని ఆకుపాటి వెంకటేష్‌కు దామచర్ల జనార్దన్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ ఎం.రమేష్, ఆకుపాటి వెంకటేష్ మిత్రులు పాల్గొన్నారు.

## టిడిపిని వీడి 9 కుటుంబాలు వైసీపీలో చేరిక

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలోని సిద్ధన పాలెం గ్రామము నుండి మంగళవారం ఎర్రగొండపాలెం వైసిపి సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో టిడిపిని వేడి వైసీపీ పార్టీలో



తొమ్మిది కుటుంబాల వారు చేరారు. ఈ కార్యక్రమం మార్కాపురంలోని తాటిపర్తి చంద్రశేఖర్ నివాసం నందు జరిగింది. ఈ చేరికలు గడ్డం సుబ్బయ్య బాల యోగయ్య పేరయ్యల ఆధ్వర్యంలో వారు పార్టీలోకి రావడం జరిగింది. పార్టీలోనకు వచ్చిన వారిని తాడిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాలపాటి చిన్న చంద్రయ్య, మాలపాటి పెద్ద చంద్రయ్య, మాలపాటి నరసింహులు మాలపాటి కిషోర్, ఎం.హనోక్, ఎం.కృష్ణ. గొట్టుముక్కల బాలయ్య, మాలపాటి యేసయ్య, మాలపాటి వెంకటయ్య తదితరులు చేరారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం సమన్వయకర్త వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి టీ.చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి వస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడొద్దు

### - 144 సెక్షన్ అమలు - సిఐ షమీవుల్లా

దర్శి, మేజర్‌న్యూస్: గ్రామాలలోని ప్రజలు గొడవలు పడితమ జీవితాలను నాశనం చేసుకోవద్దని దర్శి సిఐ షమీవుల్లా కోరారు. సిఐ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



బైండవర్ కేసులు నమోదు చేసినట్లు, అట్టి వారు కనుక గొడవలకు పాల్పడితే రెండు లక్షలు రూపాయలు ఆస్తులు జప్తు చేస్తామని తెలిపారు. ముండ్లమూరు మండలంలోని సబ్ స్టేషన్ వద్ద జరిగిన గొడవపై రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు ఎస్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో భారీ చేరికలు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం 5 వ వార్డు బృందావనం ప్రాంతానికి చెందిన పలు బీసీలు, ఎస్టీ కుటుంబాలు సోమవారం రాత్రి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అలాగే పాత, కొత్త నాయకులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని సూచించారు. కష్టపడిన వారందరికీ రాబోయే ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్, గేరా నరేష్, కోటేశ్వరరావు భానుచంద్రరావు, జంగాల రాఘవ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గణనీయంగా తగ్గిన సింగర కొండ తిరునాళ్ల ఆదాయం

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ 69 వ వార్షిక తిరుణాళ్ళలో రెండు దేవా లయాల హుండీ మరియు టికెట్ల ఆదాయం గణనీ యంగా తగ్గింది. తిరునాళ్ల అనంతరం మంగళవారం కుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ప్రసన్నాంజనేయ



స్వామి గుడి ఆదాయాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. హుండీల ద్వారా 8,26,081 రూపాయలు, టెక్కెట్ల అమ్మకం ద్వారా 9,89,281 రూపాయలు కలిపి మొత్తం 18,09,326 రూపాయల ఆదాయం సమకూరింది. వీటితోపాటు 52 అమెరికా డాలర్లు,16 గ్రాముల బంగారం, 465 గ్రాముల వెండి సమకూరాయి. గత



ఏడాది వార్షిక తిరు ణాలకు హుండీ, టికెట్ల ద్వారా 34,21,055 ఆదాయం సమకూరింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 16,11,689 రూపాయలు తక్కువగా సమకూరినట్లు అయింది. లక్ష్మీనరసింహాస్వామి ఆలయ హుండీలు లెక్కించగా 89,374 రూపాయలు, టిక్కెట్ల అమ్మకంతో 1,15,350 రూపాయలు కలిపి 2,05,324 రూపాయల ఆదాయం సమకూరింది. గత ఏడాది తిరునాళ్ల ఆదాయం 2,50,100 రూపాయల ఆదాయం రాగా గతం కన్నా ఈ ఏడాది 44,776 రూపాయలు తక్కువగా వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

**దాతలు, భక్తులకు అధికారుల అభినందనలు...**

సింగరకొండ 69వ వార్షిక తిరుణాళ్ళ విజయవంతానికి కృషి చేసిన దాతలకు, భక్తులకు మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు రెండు ఆలయాల అధికారులు టి సుభద్ర, ఎస్ కోటిరెడ్డి అభినందనలు తెలిపారు.

## వ్యాలీ వాహనంపై ఊరేగిన వెలుగొండ స్వామి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని గార్ల దీన్నే పంచాయతీ వెలుగొండ క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వ్యాలి వాహనంపై వెలుగొండ మాడవీధులలో



ఊరేగారు. గోవింద నామాన్ని జపిస్తూ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఉభయ దాతలుగా దివంగత మాజీ ఎమ్మెల్యే సానికొమ్ము పిచ్చిరెడ్డి కుమారుడు సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, దంపతులు వ్యవహ రించారు. ఉత్సవమూర్తుల వద్ద పూజలు నిర్వహించారు. అర్చకులు భార్గవ చార్యులు, తిరుమల చార్యులు, పవన్ కుమార్ శర్మ లు మంత్రోచ్ఛన్నతో పూజలు నిర్వహించారు.ఈవో ఈదులు చెన్నకేశవరెడ్డి, చైర్మన్ ఎస్ తిరుపతి రెడ్డిల పర్యవేక్షణలో వ్యాలీ వాహనోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది.

## వైకాపా రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

### – బాబు ష్యూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో కందుల విగ్నేష్‌రెడ్డి



పొదిలి,మేజర్‌న్యూస్: వైకాపా రాక్షస పాలనకు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి కోరారు.శుక్రవారం స్థానిక 7వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న కందుల విగ్నేష్‌కు మహిళలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.నాయకులు కందులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా విగ్నేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారన్నారు.రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పిస్తే నియోజవర్గ ప్రజల కష్టాలు తీరుస్తానని హామీనిచ్చారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,టిఎన్ఎస్ఎఫ్



రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ,మాజీ సర్పంచ్‌లు కాటూరి చిన్నబాబు,స్వర్ణగీత,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి,పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,రాష్ట్ర లీగల్‌సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను,మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు,మాజీ ఎంపిటిసి గాలిముట్టి నరసింహారావు,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,షేక్ మెహరున్నీసాబేగం,సోమిశెట్టి శ్రీదేవి,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,షేక్ షాహీద్,వీరిశెట్టి సురేష్,షేక్ మౌలాలి, ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ,షేక్ మస్తాన్‌వలి,ˇ ంందానీ, వెంకటేశ్వర్లు, టెంట్‌హౌస్ రాము, ముని శ్రీను,టెంట్‌హౌస్ రాము,యూత్ నాయకులు షేక్ కాలేషా,మొహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# ఆప్తులకు అన్న.. ఏలూరి సాంబన్న

- ప్రజా జీవితంలో దశాబ్దానికి పైగా సేవలు
- పర్చూరును టిడిపికి కంచుకోటగా మార్చిన ఏలూరి
- చంద్రబాబు ఆశయ స్ఫూర్తికి నిదర్శనం ఏలూరి నాయకత్వం
- రైతన్నలకు అండగా సాంబశివరావు
- ఏలూరి సేవతో.. పేదల జీవితాల్లో వెలుగులు
- ఏలూరి నాయకత్వాన్ని జై కొడుతున్న ప్రజలు



సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీకి పర్చూరు నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చి ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేస్తున్న నాయకులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. ఒకవైపు తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు భవిష్యత్తు అలోచనలకు తాను సైతం అంటూ అడుగులు వేస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి గత దశాబ్దానికి పైగా ప్రజల మన్ననలతో విజయకేతనాన్ని ఎగరవేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన విజయ అవకాశాన్ని ఏనాడు విస్మరించకుండా వారిసేవలో అహర్నిశలు శ్రమిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన తొలినాళ్లలో అధినేత చంద్రబాబు నాయుడు సూచనలతో నిత్యం ప్రజల్లో వుండి వారి కష్టసుఖాలను తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారానికి చేసిన కృషికి పర్చూరు ప్రజలు 2014లో ఎమ్మెల్యేగా గెలిపించారు. అప్పటి నుంచి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అండగా ఉండటంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు.

## బాబు బాటలో ఎస్ఎస్.రావు

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశయ స్ఫూర్తిని సాకారం చేసేందుకు ఏలూరు సాంబశివరావు నిత్యం పనిచేస్తూనే ఉంటారు. తెలుగుదేశం పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని ఉద్యమాల్లో పాల్గొంటూ, రాష్ట్ర అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న అధినేత చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం మన బాధ్యత అని తమ పార్టీ వర్గీయులకు దిశానిర్దేశం చేసేలా నిరూపించారు. గత ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానలకు నిరసనగా తన ఉద్యమ బాటను కొనసాగిస్తూ ప్రజలను భాగస్వామ్యం చేశారు. రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, చేస్తున్న పోరాటాలకు బాసటగా ఏలూరి నిలిచారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన నియోజకవర్గంలోని రైతాంగానికి అండగా నిలుస్తు వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మార్చే యజ్ఞంలో భాగస్వామ్యం అయ్యారు. చదివిన చదవు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలనే విధంగా నియోజవర్గంలోని రైతులను సాంప్రదాయ వ్యవసాయంతో పాటు, ఉద్యానవన సాగు వైపు ప్రొత్సహించడంలో ఏలూరి కృషి కీలకం. వాతావరణ పరిస్థితులను బట్టి వ్యూహాత్మక సాగు, సాగులో సాంకేతికత, అధునికి ఉపకరణాల వినియోగం పంట దిగుబటి తరువాత సమస్యలు ఉత్పన్నం కాకుండా మార్కెటింగ్ సదుపాయాలు వంటి కార్యక్రమాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రకృతి విపత్తుల సమయంలో వైకాపా ప్రభుత్వం ముఖం చాటేయడంతో తన సొంత ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని వేలాది మంది అన్నదాతలకు ఉచితంగా మిరప నారు, భారీ ఎత్తున తైవాన్ స్పేయర్లు పంపిణీ చేసిన ఘనత ఏలూరికి దక్కుతుంది.

## ఏలూరి సేవతో.. పేదల జీవితాల్లో వెలుగులు

ప్రజలకు సేవ చేయాలనేది ఏలూరి ముఖ్య లక్ష్యం. అధికారం ఉన్న లేకున్నా ప్రజలకు సేవలు అందించడంలో ఏలూరి ఎక్కడ వెనకడుగు వేయలేదని నియోజకవర్గం ప్రజలు అంటున్నారు. నియోజకవర్గంలో సుమారు లక్ష మందికి కంటిచూపు అందించాలనే సంకల్పంతో విస్తృతంగా కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తూనే ఉన్నారు. పేదలకు కార్పోరేట్ వైద్యసేవలు అందాలనే ఉద్దేశంతో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి ఆర్థిక భారం కాకుండా అండగా నిలిచారు.



### ఎమ్మెల్యే ఏలూరి ప్రొఫైల్

పేరు: ఏలూరి సాంబశివరావు
హెూదా: శాసనసభ్యులు పర్చూరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు
తల్లిదండ్రులు: ఏలూరి నాగేశ్వరరావు, సుశీలమ్మ
సతీమణి: మాలతి
కుమారులు: దివ్యేష్ బాబు, మైనాంక్ తారక్
సామాజికవర్గం: కమ్మ
స్వగ్రామం: కోనంకి, మార్టూరు మండలం
విద్యార్హత: ఎమ్మెస్సీ (హార్టికల్చర్)
వ్యవస్థాపకులు: తెలుగు వ్యవసాయ నిపుణుల విభాగం
సంపాదకులు: 'అగ్రిక్లినిక్' సమగ్ర వ్యవసాయ తెలుగు మాసపత్రిక 'తెలుగు రైతు' త్రైమాసిక పత్రిక
ఫౌండర్: నోవా అగ్రిటెక్ లిమిటెడ్, హైదరాబాద్.
లక్ష్యం: ప్రజల కోసం నిరంతరం శ్రమించడం

## ఎంపీ మాగుంటను కలిసిన ఆకుపాటి





పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ మంగళవారం ఒంగోలులోని మాగుంట క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలవాలతో ఘనంగా సన్మానించారు. మాగుంటను కలిసిన వారిలో ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ ఘనశ్యామ్, జిల్లా మాజీ పశుసంవర్ధక శాఖ చైర్‌పర్సన్ రంగసాయి, జనసేన కార్పొరేటర్ రమేష్, ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో వలసల జోరు

**ఆదిపూడి, కడవకుదురు నుంచి టిడిపిలోకి చేరికలు**

**పర్చూరు నియోజకవర్గ అభివృద్ధిని పున:ప్రారంభిస్తా**

**రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పర్వం జోరందుకుంది. నియోజకవర్గం వ్యాప్తంగా ఆరు మండలాల నుంచి ప్రతినిత్యం వైయస్సార్సీపి నుంచి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. భారీ చేరికలతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కడవకుదురు, ఆదిపూడి గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, యువత ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో నిలిచిన అభివృద్ధి పనులన్నింటిని పున:ప్రారంభిస్తామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పర్చూరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించామని గుర్తు చేశారు.

**ఆదిపూడి నుంచి...**

ఆదిపూడి గ్రామం నుంచి వైఎస్ఆర్ సీపీకి చెందిన పారి స్టీఫెన్, పారి జీవన్, పారి జోసెఫ్, తేళ్ల మధు, బత్తుల బ్లెస్సి, జాన్ పాల్, మహేష్, బత్తుల క్రాంతి కుమార్, మాణిక్యరావు, శ్రీకాంత్, ప్రభుదాస్, కత్తి మధు, గద్దె కార్తీక్ లకు ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

**కడవకుదురు గ్రామం నుంచి...**

కడవకుదురు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీకి చెందిన బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో పైనం గోపి, పైనం సురేష్, కేసన సురేష్, బొర్ర అశోక్, సురగాని రామకృష్ణ, పైనం కాశీరాం, బొర్ర ఫణి, బొర్ర శోభనరావు, ఈఊరి నారాయణ, కేసన సాంబయ్య లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.




## వైసీపీలో చేరిన టీడీపీ మాజీ సర్పంచ్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ వాదం వీరాంజనేయులు మంగళవారం యర్రగొండపాలెం వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మొద్దు తిరుపతిరావు గుమ్మ యల్లేష్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు చూచి ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి టీ.చంద్రశేఖర్ భారీ మెజార్టీతో గెలుస్తాడని జరుగుతుందని నేను పార్టీలోకి చేరినానని మాజీ సర్పంచ్ వాదం వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మ రామాంజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేపి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపి నాగార్జున రెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలలోని సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా గిద్దలూరు మండలంలోని కొంగలవీడు, కొమ్మునూరు, వేములపాడు, తంబళ్లపల్లె, పొదలకొండపల్లి పంచాయతీల లోని గ్రామాలలో గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ముమ్మరంగా పాల్గొన్నారు. ఈయన వెంట వైఎస్ఆర్సిపి గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, కొంగలవీడు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న భూపాల్ యాదవ్, తంబళ్లపల్లె సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌పై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి,యర్రఒబనపల్లి గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కనిగిరి సిఐ డి.వెంకటేశ్వర రావు, ఎస్ఐ టి.త్యాగరాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా సీఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నాడు ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎస్సై త్యాగరాజు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా మతతత్వాలను అలానే మనుషులను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా పోస్టు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కవాతు భయపెట్టే విధంగా కాకుండా ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంగా ఎన్నికల కోడ్ సమయంలో కేసులు నమోదైతే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయటం జరుగుతుందని రాగ ద్వేషాలకు పోకుండా పలు జాగ్రత్తలు పాటించి మా పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్స్ బాషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద వర్గాల సేవలో పుణితమవుతున్న గ్రేస్ ఫౌండేషన్





వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: పేద వర్గాలను ఆదుకునే విషయంలో తామున్నామంటూ ముందుకొచ్చి వారిని ఆదుకునే విషయంలో పేద వర్గాల సేవలో పుణితమవుతు అనేక సేవా కార్యక్రమాల ద్వారా గ్రేస్ ఫౌండేషన్ ఈ ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుంది. భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామానికి చెందిన కైతేపల్లి షాలెం రాజ్ గ్రేస్ ఫౌండేషన్ సంస్థ స్థాపించి ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నారు. తన సంస్థ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని పేద వర్గాలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ప్రస్తుతం సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. గత ఐదేళ్లుగా వేమూరు నియోజకవర్గ గ్రామాల్లో తన సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తూ పేద వర్గాలకు ఆసరాగా నిలుస్తున్నారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న షాలెం రాజు తన సొంత ప్రాంతమైనటువంటి వేమూరు నియో జకవర్గంలోని గ్రామాల్లో పేదలను ఆదుకునేందుకు సంస్థను ఏర్పాటు చేసామంటున్నారు.తమ సంస్థ ద్వారా ముఖ్యంగా పేద వర్గాల వారు చనిపోతే మృతు ని కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ 5వేలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాల నుంచి నిర్విరామంగా కొనసాగిస్తున్నా మన్నారు.ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మృతుల కుటుంబాలకు తామందించే సహాయం కొంత ఆసరాగా నిలుస్తుంది అన్న సదుద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని చేపట్టినట్టు పేర్కొంటున్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిపిస్తున్నారు. వేసవికాలంలో పాదచర్ల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటుతో పాటు, అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు కూడా గ్రేస్ఫౌండేషన్ సంస్థ ద్వారానిర్వహి స్తున్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేం దుకు గాను క్రీడా పరికరాలు జెర్సీలు అందించి యువతను ప్రోత్సహించే కార్యక్రమాలు కూడా తమ సంస్థ ద్వారా జరుగుతున్నాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు, ఇటువంటి రాజకీయాలు మరియు స్వలాభం లేకుం డా గ్రేస్ ఫౌండేషన్ సంస్థ పేదల సేవలు పునీత మవుతుందని సంస్థ డాక్టర్ కైతైపల్లి షాలెం రాజు తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో తమ సంస్థ ద్వారా వేమూరు నియోజకవర్గ గ్రామాల్లో యువతను ప్రోత్స హించేందుకు వివిధ వృత్తులకు సంబంధించి నటు వంటి శిక్షణ కార్యక్రమాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని షాలెం రాజు వివరిం చారు. గ్రేస్ ఫౌండేషన్ కేవలం సేవా కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యతనిస్తూ పేద ప్రజలను ఆదుకునేం దుకు తమ సంస్థ అన్నివేళలా ముందు ఉంటుందని అంటున్నారు. అనేక సేవా కార్యక్రమా లు అందిస్తున్నటువంటి గ్రేస్ ఫౌండేషన్ సంస్థ మరింత విస్తృతంగా సేవలు అందించాలని ఈ ప్రాంత ప్రజా నీకం కోరుకుంటున్నారు.

# వాహనాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఓటర్లను ప్రభావితం చేసేందుకు పలు రాజకీయ పార్టీలు వస్తువులతో, డబ్బులతో ఆకర్షించే పనులు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా తర్లుపాడు కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను పరిశీలించి ముమ్మర తనిఖీలు చేయగా మార్కాపురం నుండి నెల్లూరు జిల్లా కావలి వెళుతున్న ఆనంద లక్ష్మీ మెడికల్ ట్రేడర్స్ కారులో పలు రకాల మిక్సీలు, హాట్ బాక్సులు, టీ ప్లాస్కోలతో పాటు మెడిసిన్ ను తరలిస్తున్న కారు ఆపి తనిఖీలు చేశారు. వీటితోపాటు పలు వాహనాలకు రాజకీయ నాయకులతో వేసిన స్టిక్కర్లను కూడా తొలగించారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అరుణకుమారి మాట్లాడుతూ మండలంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని ఎటువంటి అనుమతులు లేకుండా వాహనాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఎలాంటి వస్తువులు సామాగ్రిలను తరలించడానికి అనుమతులు లేవన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ నాయకుల గుర్తులు గాని, పార్టీల జెండాలు గాని బహిరంగ ప్రదేశాలలో ఉండటానికి వీలు లేదన్నారు. అక్రమ మద్యం రవాణా, అనుమతులు లేని నగదును వాహనాల్లో తరలించేందుకు వీలు పడదని ఎవరైనా సరే ఎన్నికల నిబంధనలు అనుసరించి తమ వాహనాలను రహదారులపై నడుపుకోవాలని ఎలాంటి అనుమతులు లేని వాహనాలు తిరిగినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని వివరించారు. మరి ముఖ్యంగా మండల పరిధిలో ఎవరైనా అనుమానితులు అధిక డబ్బుతో వెళ్తున్న, అధిక మద్యం రవాణా చేస్తున్న మరియు అనుమతుల్లేని వివిధ రాజకీయ నాయకుల గుర్తులతో ప్రచారం చేస్తున్న వెంటనే మా యొక్క అధికారుల బృందానికి సమాచారం అందించాలని కుదరని పక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్కు కూడా విషయం తెలియజేయవచ్చునని అలా కూడా కుదరని వారు ఫోటో, వీడియో, ఆడియో రూపంలోసి విజిల్ యాప్‌లో అప్లోడ్ చేయవచ్చునని ఓటర్లకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఎంఆర్పిఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం నారాయణరెడ్డిని ఎమ్మార్పీఎస్ ప్రతినిధి బృందం కలసి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి గెలుపు కోసము మార్కాపురం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి ఇంటింటికి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తామ న్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ పరిష్కారం కావాలన్నా, మాదిగల జీవితాల్లో వెలుగులు నింపాలంటే చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలన్నారు. చంద్ర బాబు నాయుడు గెలుపు మాదిగల గెలుపుగా చూడాలని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో వర్గీకరణ జరిగిన కాలంలో మాదిగ జాతికి 23 వేల ఉద్యోగులు రావడం జరిగిందన్నారు. అలాగే చదువుకుం టున్న విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. వర్గీకరణ ఉంటేనే మాదిగ జాతికి మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాన్నారు. మాదిగ జాతిని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో చిత్తుచి త్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జాతియ ఉపాధ్యక్షులు జలదంకి నరశింగ ́రావు మాదిగ, పందిటి కాశీ రావు మాదిగ ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిమూ లపు ప్రకాష్ మాదిగ, ఎంఎస్పి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద మాదిగ, యెనిబెర కిషోర్ కుమార్ మాదిగ, మార్కాపురం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, తంగిరాల బాబు మాదిగ, తర్లుపాడు మండల కన్వీనర్ ఉప్పలపాటి నాగయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు సింగపోగు పోలయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు నిషనం పాపయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు మాకం బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండయ్య మాదిగ, వెంకటయ్య మాదిగ, మెతుకూరి వరప్రసాదు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ మాజీ సర్పంచ్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ వాదం వీరాంజనేయులు మంగళవారం యర్రగొండపాలెం వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మొద్దు తిరుపతిరావు గుమ్మ యల్లేష్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు చూచి ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి టీ.చంద్రశేఖర్ భారీ మెజార్టీతో గెలుస్తాడని జరుగుతుందని నేను పార్టీలోకి చేరినానని మాజీ సర్పంచ్ వాదం వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మ రామాంజి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇస్లాం పేటకు చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం మూళ్ళ రసూల్ విజయవాడలో రైల్వేలో పనిచేస్తున్నాడు. నాలుగు సంవత్సరాలు క్రితం ఆయన అనారోగ్యంతో మృతి చెందాడు. రసూల్‌కు ఇరువురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు మజీద్‌కు ఆర్డర్ నియామకాలు ద్వారా ఉద్యోగం వచ్చి కుటుంబానికి అదుకుంటాడని కుటుంబ సభ్యులు ఆశ పడ్డారు. తన మిత్రుడు కలిసేందుకు కురిచేడు వెళ్తూ మార్గ మధ్యలో చెట్టును ఢీ కొట్టగా 108 సమాచారం ఇవ్వగ దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు పలు గ్రామాల పార్టీ శ్రేణులతో
# ఎమ్మెల్యే గొట్టిపాటి సమీక్ష

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పంగులూరు మండలం ముప్పవరం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు సమీక్ష సమావేశం జరుగుతుందని కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 10 గంటలకు చక్రాయపాలెం, 10:20 కి గోపాలపురం, 10:40కి సింగరకొండ పాలెం, కొత్త రెడ్డిపాలెం 11 గంటలకు చిన్న కొత్తపల్లి, శ్రీనివాసనగర్, 11:20కి గోవాడ, సాధు నగర్, 11:40కి కలవకూరు, గుర్రం వారి పాలెం, 12 గంటలకు శంకవరప్పాడు, 12:20కి ధర్మవరం,12:40కు మైలవరం, ఏలేశ్వర వారి పాలెం, మధ్యాహ్నం ఒంటిగంటకు ఉప్పలపాడు,1:20 కి వెంపరాల గ్రామాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెదేపా నేతలు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జిలు,బూత్ ఏజెంట్లు మరియు పేజీ నేస్తం సభ్యులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

## ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేద్దాం

చీరాల, మేజర్ న్యూస్: ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మనమందరం ఓటు హక్కును వినియోగించుకుందామని నోడల్ ఆఫీసర్ వైపి రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ చీరాల నందు స్వీప్ ఆధ్వర్యంలో మంగళవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి వై పి రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛకు



రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును వినియోగించు కుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఫర్ పీడబ్ల్యూడి ఆర్ గుణశీల, అసోసియేషన్ అధ్యక్షుడు హరిహరరావు, యల్ల మందారెడ్డి, వెంకన్నబాబు, గోపిరెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్ న్యూస్: శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక ఆశ్రమ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత షుగర్ వైద్య శిభిరంలో సుమారు 953మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రోగులకు నిర్వాహకులు



అల్పాహారం, తాగునీటి వసతిని నిర్వహించగా వైద్యులు బాధితులకు ఆరోగ్య పరమైన సూచనలు, సలహాలు అందజేసి, నెలకు సరిపడ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలారాజేశ్వరి, డాక్టర్ లలిత్‌ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్‌యాదవ్, డాక్టర్ సూర్యప్రకాష్‌తో పాటు ట్రస్టు ఉపాధ్యక్షుడు కె కృష్ణారావు, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, దుర్గ గుడి శ్రీను, గోపాల్, సాయి, ఫణికిషోర్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేష్ కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవం

పర్చూరు, మేజర్ న్యూస్: బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగిందని కొల్లా నరేంధ్రకుమార్ మరియు రావి శ్రీనివాసరావులు తెలిపారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో మంగళవారం బార్ అసోసియేషన్ 2024-25 నూతన కార్యవర్గ ఎంపిక నిర్వహించగా ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యుల వివరాలను అధ్యక్షుడు కొల్లా





నరేంధ్ర కుమార్, సెక్రటరీ రావి శ్రీనివాసరావులు తెలుపుతూ ప్రెసిడెంట్‌గా చుండ్రు శ్రీరమణి, సెక్రటరీగా షేక్ రెష్మా, ట్రెజరర్‌గా దగ్గుబాటి రాఘవయ్య చౌదరి కార్యవర్గ సభ్యులుగా కొల్లా నరేంధ్రకుమార్, రావి శ్రీనివాసరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, చాగంటి సుబ్బారావు, కట్టా సాల్మన్, వెంగళశెట్టి తిరుమలరావులు ఎన్నికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీని ఇంటికి సాగనంపుదాం

- టిడిపిలోకి రావడం అభినందనీయం
- దారపనేని చంద్రశేఖర్‌ను సన్మానించిన బుద్ధా వెంకన్న

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైకాపా అరాచక పాలనను సాగనంపి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఉత్తరాంధ్ర జిల్లాల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. దారపనేని చంద్రశేఖర్ వైకాపా వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా మంగళవారం విజయవాడ పశ్చిమ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను బుద్ధా వెంకన్న సన్మానించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ జగన్ రెడ్డి సైకో ప్రభుత్వాన్ని సాగనంపడానికి సర్వత్ర సిద్ధంగా



ఉండాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో దారపనేని చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి కోరుకుంటున్నారని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని బుద్ధా వెంకన్న తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

కొండపి, మేజర్‌న్యూస్: ప్రతి ఒకరు ఓటు హక్కు వినియోగించు కోవాలని కొండపి నోడల్ అధికారిని విక్టోరియా అన్నారు. మంగళవారం మండలం చోడవరం గ్రామంలో ఓటరు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారిణి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు ఎంత విలువైందో వివరించారు. రాజ్యంగం కల్పించిన ఒక్క ఓటుతో మంచి నాయకుల్ని ఎంచుకోవచ్చన్నారు. చోడవరం గ్రామంలో పచ్చాకు కూలీలతో ఓటు విలువల గురించి కూలీలకి తెలియజేశారు. 81 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఎలక్షన్ కమిషన్ బ్యాలెట్ ఓటు కల్పించిందని. బ్యాలెట్ ఓటు ఎలా వేయాలి అనే దానిపై, వృద్ధ ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

- సిఐ ఆవుల వెంకటేశ్వర్లు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు మంగళ వారం ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్లులో రోడ్లకు ఇరువైపులా అడ్డదిడ్డంగా వాహనాలు పార్కింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమా నాలు విధించారు. అదేవిధంగా నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసి ట్రాఫిక్కు రూల్స్ వాహన దారులు, ప్రజలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని



అన్నారు. అలా ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అబ్దుల్ రెహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి నాయకులకు ఆహ్వానం

చీరాల, మేజర్ న్యూస్: శ్రీశ్రీరేణుకమ్మ అమ్మవారి దేవస్థాన కమిటీ సభ్యులు కూటమి సభ్యులైన టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యను కలుసుకున్నారు. స్థానిక కొత్తపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



మంగళవారం కూటమి నాయకు లను రేణుకమ్మ అమ్మవారి కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకుని ఎంఎం కొండయ్యతో పాటు కూటమి నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేణుకమ్మ అమ్మవారి 33వ వార్షికోత్సవ తిరుణాళ్ళ మహోత్సవానికి కూటమి సభ్యులు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

- కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపిన సీఐ వెంకటేశ్వర్లు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన షేక్ సుభాని అనే వ్యక్తిని పలు దొంగతనం కేసులో ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. సీఐ తెలిపిన సమాచారం ప్రకారం పట్టణంలోని జగదీశ్వరి సినిమా హాలు సమీపంలో గల షేక్ సుభాని అనే వ్యక్తి, బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ కూలి ద్వారా వచ్చిన ఆదాయం సరిపోక పలు చెడు వ్యసనాలకు బానిసై మార్కాపురం, వినుకొండ, కంభం తదితర ప్రాంతాలలో సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్ వాహనాలను దొంగలు తనం చేసి వాటిని తక్కువ ధరలకు విక్రయించి ఆ డబ్బుతో జలసాలు చేస్తూ ఈనెల 25వ తేదీ మార్కాపురం పట్టణంలోని




ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పోలీసు తనిఖీలలో భాగంగా పోలీసు వాహనాన్ని చూసి పరారవుతుండగా పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా 5 సెల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లను దొంగతనం చేసినట్లు ఒప్పుకోవటంతోపాటు వాటిని స్వాధీన పరుచుకుని ముద్దాయిని కోర్టుకు హాజరు పరచడం జరిగిందని తెలిపారు.

## పోతుల సునీతను కలిసిన కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అసెంబ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీతను



మరియు సీనియర్ నాయకుడు పోతుల సురేష్‌ను కలుసుకున్నారు. స్థానిక పోతుల వారి నివాస గృహంలో మంగళవారం కరణం వెంకటేష్‌బాబు సునీతను, సురేష్‌ఖు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుకుంటూ నియోజకవర్గంలో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అనుకున్నారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, చీమకుర్తి బాలకృష్ణ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో సూపర్-6 పథకాలపై ప్రచారం చేయాలి: బిఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులతో, క్లస్టర్ ఇంచార్జిలతో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లలో శంఖారావం బాబు సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించి టెలిగ్రామ్ బాట్‌లో రిజిస్ట్రేషన్స్ చేయాలని, క్లస్టర్ వైస్‌గా జయహో బీసీ సదస్సులు 30వ తేదీలోపు లోపు నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, గొల్లపూడి సుబ్బారావు, తేళ్ళ మనోజ్ కుమార్, మండవ జయంత్ బాబు, గుమ్మడి



సాయి బాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, మద్దినేని చైతన్య, దేవబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్ బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 28న సహాయ పరికరాల కొరకు వైద్య నిర్ధారణ శిబిరం

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని భవిత విద్యా వనరుల కేంద్రం వద్ద ఈనెల 28న ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఉచిత సహాయ పరికరాల కొరకు వైద్య నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు డి గంగాధరరావు,బి సుధాకర్ రావు తెలిపారు. 28వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణంలోని సత్రం బడి ఆవరణలో గల భవిత కేంద్రం వద్ద ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. నియోజకవర్గ పరిధిలోని అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, కొరిసపాడు మండలాల్లోని వినికిడి లోపం కల వారికి వినికిడి యంత్రాలు, దృష్టిలోపం గల వారికి కంటి అద్దాలు, బ్రెయిలీ కిట్, మానసిక వైకల్యం మరియు బుద్ధి మాంద్యత కలవారికి టిఎల్ఎం కిట్, శారీరక అంగవైకల్యం గల వారికి ట్రై సైకిల్, వీల్ చైర్ మరియు రోలేటర్ ఉపకరణాలను డాక్టర్లచే వైద్య ధ్రువీకరణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా అందజేస్తారని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి హాజరయ్యే వారు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ జిరాక్స్ లతోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు యుటీఐడి కార్డు తీసుకుని రావలసిందిగా వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు 9849960723, 9100996459 నెంబర్లను సంప్రదించవలసినదిగా మండల విద్యాశాఖ అధికారులు గంగాధర్ రావు, సుధాకర్ రావు తెలిపారు.

## మండల వైకాపాలో అంతర్యుద్ధం

- తారాస్థాయిలో వర్గపోరు

- వైసీపీ అభ్యర్థి దద్దాల ప్రచారానికి ఒకవర్గం దూరం

- జిల్లానాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న వైసిపిశ్రేణులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు నాయకుల సమన్వయ లోపంతో అంతర్గతంగా ఆధిపత్యపోరు సాగుతూ వర్గపోరు తారాస్థాయికి చేరడంతో వైసిపి శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ఎన్నికలకు సిద్ధం చేస్తుంటే మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అవేమి మాకు పట్టవంటూ వ్యవహరించడం గమనార్హం. ఇటీవల వైసీపీ అధిష్ఠానం కనిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ను ప్రకటించగా గతవారం మూడురోజులపాటు మండలంలో సుమారు 13 గ్రామ పంచాయతీలలో విస్తృతంగా పర్యటించిన దద్దాల నారాయణయాదవ్ ప్రచారంలో మండలానికి చెందిన ముఖ్యప్రజాప్రతినిధి అందుబాటులో ఉన్నా సమాచారం ఇవ్వడంలేదని ముఖ్యప్రజాప్రతినిధి వర్గం దూరంగా ఉండటం చివరకు తనవర్గం ప్రజాప్రతినిధులు నాయకులతో కలసి బహిరంగ ప్రకటనల వరకు వెళ్తున్నట్లు తెలిసిన నియోజకవర్గ ముఖ్యానాయకులు మాట్లాడి తాత్కాలికంగా ప్రకటన చేయకుండా నివారించడం జరిగినట్లు అంతేకాకుండా ఇటీవల నువ్వెంత అంటే నువ్వెంత అనేస్థాయిలో అంతర్గతంగా వాదనలు జరిగాయంటే మండలంలో పార్టీ పరిస్థితి ఏస్థాయిలో ఉందో పరిశీలించి తక్షణమే ప్రజాప్రతినిధులు నాయకుల మనస్పర్థలు విడనాడి సమిష్టిగా సమన్వయంతో కలసి ఎన్నికల్లో మెజారిటీ సాధించే విధంగా జిల్లానాయకత్వం పార్టీపెద్దలు ప్రత్యేకదృష్టి పెట్టాలని మండలంలో మెజారిటీగా ప్రజాప్రతినిధులు పటిష్ఠంగా కార్యకర్తల బలం ఉండి కూడా వర్గపోరుతో నామమాత్రంగా ప్రచారం నిర్వహించడం పట్ల మండలంలో ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ప్రత్యర్థి తెలుగుదేశం అభ్యర్థి, నాయకులు ప్రణాళికాబద్ధంగా చాపకింద నీరులా సమావేశాలు నిర్వహించుకుంటూ పలువురిని పార్టీలో చేర్చుకుంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంటే వైసీపీలో బలమైన క్యాడర్ ఉండి ఆధిపత్యపోరులో మూడుగ్రూపులు ఆరువర్గాలుగా ఉండటం విశేషం. ఇప్పటికైనా వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గ్రూపులకు వర్గాలకు తావులేకుండా అందరినీ కలుపుకుపోవాలని జిల్లా నాయకత్వం దృష్టికి మండలంలోని పరిస్థితిని వివరించి సమన్వయంతో వైసిపి క్యాడర్ కలసిమెలసి పనిచేసి ఎన్నికల్లో ఆధిక్యత సాధించే విధంగా చూడాలని లేనిపక్షంలో మండలంలో వైసిపి పరిస్థితి దారుణంగా ఉంటున్నట్లు తక్షణమే అన్నివర్గాల నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీని ఏకతాటిపై నడిపించాలని పలువురు వైసీపీ శ్రేణులు కోరుతున్నారు.

## యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా



ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడు సుదర్శి భాస్కర్ టీచర్, అధ్యక్షుడు సుదర్శి భాస్కర్ రావు, ఉపాధ్యక్షుడు సుదర్శి బాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ధన్యా సి.మణిరాజ్, ట్రెజరర్ దాసరి సతీష్ సహాయ కార్యదర్శి సుదర్శి నాగేంద్రబాబు, గౌరవ సలహా అధ్యక్షుడు ధన్యాసి శ్రీహరి, సలహా అధ్యక్షుడు జూటూరి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ధన్యాసి నాని, సుదర్శి లక్ష్మీనారాయణ, సుదర్శి పాలరాజు, ధన్యాసి జయ కిరణ్, సుదర్శి సురేంద్ర, అల్లాడి భాను శంకర్, సుదర్శి వినయ్ కుమార్ ఎన్నికయ్యారు.

## ముగ్గురు వాలంటీర్లు విధులకు రాజీనామా

- జగనన్న గెలుపులో భాగస్వామ్యం వహిస్తాం

కొండపి, మేజర్‌న్యూస్: కొండపి పంచాయతీలోని సచివాలయం-2 కట్టావారిపాలెంకు చెందిన 3 గురు వాలంటీర్లు రాజీనామా చేశారు.



మంగళవారం వాలంటీర్స్ రాజీనామా పత్రాలను సెక్రటరీకి అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్స్ మాట్లాడుతూ కొండేపి నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాజీనామా చేసినట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎలక్షన్స్‌లో ఆంధ్రప్రదేశ్లో కొండేపి నియోజకవర్గం నుంచి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపునకు మేము మా నాయకులతో కలిసి గెలిపించుకోవడానికి, మా సాయి శక్తుల కృషి చేస్తామని, అందుకు రాజీనామాలను స్వచ్ఛందంగా చేస్తున్నామని అన్నారు. మా ఏకైక ఉద్దేశం జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు.

## చేతిపంపు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు పంచాయితీ డిజిపేట రహదారి నందుగల ఎస్టీకుటుంబాలు చేతిపంపు మరమ్మతులు చేపట్టక తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటీవల పత్రికలలో ప్రచురణ కావడంతో మంగళవారం ఆర్ డబ్ల్యు యస్ ఏఇ రమేష్, పంచాయతీ సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేతిపంపు మరమ్మతులు చేపట్టి ఎస్టీకుటుంబాల తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారు.



ఈ సందర్భంగా చేతిపంపుకు కొత్తగా కొట్టుడురాడ్ వేసి ఇతర మరమ్మతులు చేపట్టడంతో తాగునీటి కష్టాలు తొలగడంతో కాలనీవాసులు సమస్యను పరిష్కరించడానికి కృషిచేసి తాగునీరు అందించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా ఆర్ డబ్ల్యు యస్ ఏఇ రమేష్ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించడానికి కృషిచేస్తామని తెలిపారు.

## అర్చకులు పై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ పొన్నాలూరి



అద్దంకి, మేజర్‌న్యూస్: అర్చకులపై దాడి చేసిన వ్యక్తిని కఠిన చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సాధికార కమిటీ బాపట్ల జిల్లా కన్వీనర్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఆర్గనైజర్ పొన్నలూరి కిరణ్ కుమార్ శర్మ అన్నారు. ఆయన మంగళవారం ఉదయం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ శివాలయంలో అర్చకులుగా పనిచేస్తున్న సాయి శర్మ, విజయ్ కుమార్ శర్మలపై ఆలయంలో దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. అర్చకులను కాళ్లతో తన్ని భౌతికతాడికి దిగిన మాజీ కార్పొరేటర్ చంద్రశేఖర్ పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాడికి పాల్పడ్డ నిందితుడికి మద్దతు ఇస్తున్న ఆలయ ఈవో, కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాహ్మణ సంక్షేమాన్ని గంగలో తొక్కిన వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపాలని పేర్కొన్నారు.

## బీసీలకు కూడా చంద్రబాబు సంక్షేమం

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలతో పాటు బీసీల సంక్షేమానికి కృషి చేస్తాడని విడుదల చేసిన మేనిఫెస్టోలో వెల్లడైతుందని నియోజకవర్గ టిడిపి యువనేత యం గౌరీ అమర్నాథ్ గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్ అవగాహన కార్యక్రమంలో భాగం గా మంగళవారం స్థానిక కొత్తపేటలోని టిడిపి



కార్యాలయంలో సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాద్ మాట్లాడుతూ బీసీల డిక్లరేషన్‌లో చంద్రబాబు నాయుడు 50 సంవత్సరాలుకే రూ. 4వేల పెన్షన్, ప్రత్యేక రక్షణ చట్టం, బీసీ సబ్ ప్లాన్ ద్వారా 5యేళ్ళలో లక్షన్నర కోట్ల ఖర్చు చేస్తామని, స్థానిక సంస్థల్లో బీసీ లకు 33 శాతం రిజర్వేషన్ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిస్తామని, తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కార్పోరేషన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామని, చంద్రన్న భీమా 10లక్షలకు పునఃరుద్ధరిస్తామని, పెళ్లి కానుకలు లక్ష రూపాయిలు పెంచుతామని, విద్యా పథకాలు అందజేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్ధనరావు, గజవల్లి శ్రీనివాసరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

## వైసీపీకి గుణపాఠం చెప్పాలి

- సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన గొడుగులూరి కిరణ్

పామూరు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వీరభద్రాపురం టిడిపి యూనిట్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పూనాటి వెంకటేశ్వర్లు



అన్నారు. టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార వైసిపి పని అయిపోయిందని ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయి వైసీపీని ఇంటికి పంపించి టిడిపిని అధికారంలోకి తీసుకు వద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

# రాజకీయ నాయకుల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివీ సునీల్ కుమార్

అద్దంకి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకుల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అద్దంకి ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివి సునీల్ కుమార్ అన్నారు. స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా రాజకీయ పార్టీల నాయకులు పోటీలో ఉండే అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. ఇంటింటి ప్రచారానికి అవసరమైన మైకు, వాహనాల ఏర్పాటు తదితర అంశాలకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి ఇంటి దృవపత్రాలు, పన్ను రసీదులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులన్నింటినీ సంబంధిత అధికారుల పరిశీలన అనంతరం అనుమతి ఇస్తానని తెలిపారు. నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరమే పోటీలో ఉండే వ్యక్తిని అభ్యర్థులుగా పరిగణిస్తామన్నారు. అప్పటి నుంచి అయ్యే ఖర్చును అభ్యర్థుల ఖర్చులో చూయించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకునితో పాటు తహసిల్దార్ మహబూబ్ సుభాని, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఉన్నారు.



# ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెం నాయుడు జన్మదిన వేడుకలను దర్శిలో ఘనంగా నిర్వహించారు. టీడిపి ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ ఆయన ఆరోగ్యంగా ఉండి,ప్రజలకి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తిప్పిసెట్టీ రంగయ్య, రామాంజనేయులు, యర్రంశెట్టి రాజశేఖర్, రాష్ట్ర టిడిపి మహిళ నాయకురాలు శోభారాణి, నారపుశెట్టి మధు మధు, సత్యం,మాజీ మండలం అధ్యక్షులు గొర్రె సుబ్బారెడ్డి, జూపల్లి శంకర్, మునగ వెంకన్న, మునగ శ్రీను, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.



# మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్నతనం నుండి మానవ హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నవోదయ మానవహక్కుల సంఘం ప్రతినిధి డాక్టర్ షేక్ గౌస్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మానవహక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుకునే వయస్సులో విద్యార్థులు మానవహక్కులను తెలుసుకుని చట్టాలపై అవగాహన అలవర్చుకోవాలని అదేవిధంగా ఇతరుల హక్కులకు భంగం కలగకుండా స్వతంత్రంగా తమ హక్కులను పొందాలని అదేవిధంగా చట్టాలను గౌరవించడం ప్రతిఒక్కరి భాధ్యత అని తెలిపి మానవ హక్కులు చట్టాలపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 27న వెంకటేశ్వర స్వామి 16వ వార్షికోత్సవం

దర్శి, మేజర్‌న్యూస్: చలివేంద్రం వద్ద గల శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 16వ వార్షిక బ్రహ్మో త్సవ తిరునాళ్ల ఈ నెల 27నుండి జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 27న ఉదయం 8గంటలకు హోమం, సాయంత్రం 6గంటలకు హోమం,7గంటలకు గరుడ ప్రసాదం 28న హోమంలు, స్వామి వారి నగరోత్సవం, నూతన కల్యాణ మండపం నందు శ్రీనివాస కళ్యాణం 28న హోమంలు అనంతరం వసంతోత్సవం, ద్వాదశ ప్రదక్షణాలు నిర్వహించుబడు నని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం కోలాటం, చెంచు లక్ష్మి నాటకం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులు పాటు అన్నదాన కార్యక్రమంను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పయిడిమర్రి వెంకట సత్య నారాయణ, పత్తి బసవేశ్వరరావు, గోరంట్ల వెంకటేశ్వర్లు, బొల్లినేని శేషరావు తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలు వైకాపా ప్రభుత్వంలోనే సాధ్యం

## ఒకటి ,రెండు వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కృష్ణ చైతన్య







పొదిలి,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాల అమలు వైకాపా ప్రభుత్వంలోనే సాధ్యమని గిద్దలూరు శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నాకృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం స్థానిక ఒకటి రెండో వార్డ్ లో రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, వైకాపా మాజీ పట్టణ అధ్యక్షుడు శేఖర్ రబ్బాని భాషా ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి ,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషలు పూలమాలు చేసి ,శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు , జిల్లా కాపు సంఘ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యనారాయణ,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,మందలపు శ్రీనివాస్ రెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, కలశం అంజిరెడ్డి, బండి అశోక్, సచివాలయం కన్వీనర్ భాను ప్రసాద్, సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నంది పాలెం నారాయణరెడ్డి, మల్లెల ఏబూ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంపై చీమకుర్తిలో అవగాహన ర్యాలీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టరు, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి




హరిహరక్షేత్ర ం వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని, ఓటర్లను చైతన్యపరచాలని పేర్కొన్నారు. చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అందరూ ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తహశీల్‌దారు మాట్లాడుతూ 85 సంవత్సరాలు నుండి వృద్ధులు అందరికి ఇంటి నుండి ఓటు వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్‌దారు, ఎస్.ఐ.క్రిష్ణయ్య, మండలస్థాయి అదికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మోటివేషన్ క్లాసలతో విద్య యెక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు అన్నింటినీ సందర్శించి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు ఏర్పాటు చేసి విద్య యెక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నామని ఐ.ఏ.యస్.అదికారి గగారిన్ పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి పట్టణంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను ఐ.ఏ.యస్.అదికారి గగారిన్ సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి గగారిన్ మాట్లాడుతూ జీవితంలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., ఆఫీసర్లుగా ఎదగాలంటే పాఠశాలలు తెరిచిన వెంటనే పాఠశాలలకు వెళ్లాలని, మీరు మీ ఇంటి దగ్గర పరిస్థితులు, మీ తల్లితండ్రుల స్థితిగతులు తెలుసుకుని వాటికనుగుణంగా నిరంతరం శ్రమపడాలన్నారు. అది జరగాలంటే ఎక్కువ కాలం పాఠశాలలోనే ఉండాలన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల గగారిన్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పి.మధుబాబు, వై.జోషిబాబు తదితరులు పాల్గొన్నారు.



# అర్చకుని పై దాడి...

# జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం

అద్దంకి, మేజర్ న్యూస్: కాకినాడ శివాలయంలో అర్చకుని పై వైసీపీ నేత దాడి... జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. యధా నాయకుడు తథా క్యాడర్ అన్న చందంగా వైసీపీ నేతలు అధికార మదంతో విర్రవీగుతున్నారని అన్నారు. వేదాలు చదివి భగవంతుని సేవలో తరించే అర్చకులపై దాడి చేయడం, వారిని బెదిరింపులకు గురి చేయటం రాక్షసత్వమే అవుతుందన్నారు. పూజారులపై దాడి చేయడం అంటే దేవునిపై దాడి చేయడమే అన్నారు. భగవంతుని సన్నిధిలో అందరూ ఒకటే అనే ఇంగిత జ్ఞానం కూడా వైసిపి నేతలకు లేకపోవడం బాధాకరమన్నారు. తాను తెచ్చిన పాలు శివలింగంపై సరిగ్గా పోయలేదని అర్చకుడిని వైసిపి నేత దాడి చేయడం, చెంపపై కొట్టి కాలితో తనడం అడ్డుకోబోయిన మరో అర్చకుడు పైన దాడి చేసి బూతులు తిట్టడం సరికాదన్నారు. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో హిందూ దేవాలయాల అభివృద్ధి శూన్యమని, అర్చకులకు వేతనాల పెంపు మాటే లేదని వారిని ఆదుకోకపోగా వారిపై దాడులకు దిగి అపచారాలకు పాల్పడుతున్నారన్నారు. కరోనా సమయంలో విధి నిర్వహణలో చనిపోయిన అర్చకుల కుటుంబాలను కూడా జగన్ రెడ్డి ఆదుకోలేదని అన్నారు.



**జగన్ రెడ్డి పాలనలో అర్చకులపై వరుస దాడులు...**

జగన్ రెడ్డి పాలనలో హిందూ దేవాలయాలపై, అర్చకులపై దాడులు నిత్యకృత్యమయ్యాయి అన్నారు. స్వయంగా బాదిత అర్చకులు ఫిర్యాదు చేసిన ఈ ఐదేళ్లలో ఒకరి పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోను, కర్నూలు జిల్లా ఓంకార క్షేత్రంలోనూ, పార్లపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ అర్చకుడిపైన, నరసరావుపేట త్రికోటేశ్వర స్వామి ఆలయం అర్చకునీ కుటుంబం పైన, పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు లో రామలింగ చారి అనే అర్చకుడి ఇంటిని అధికార పార్టీ నేతలు కూల్చడం వంటి ఎన్నో దాడులు ఈ ఐదేళ్లలో లెక్క పెట్టలేనన్ని జరిగాయి అన్నారు. గుంటూరు జిల్లా గోరంట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుడు ఆరోగ్యం బాగోలేక సెలవు అడిగితే ఏకంగా అధికారులే అతనిపై దాడి చేసి గాయపరిచిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజ శ్రేయస్సు ప్రజల క్షేమం కోరే బ్రాహ్మణులు, అర్చకులు పై వైసీపీ పాలనలో దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయనీ మరో 47 రోజుల్లో రాక్షస పాలనకు చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వివాహ రిసెప్షన్ వేడుకలో మాగుంట, దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మంగళవారం ఒంగోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో గనిపనేని హరినాథ్ బాబు కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. సాయంత్రం ఒంగోలు నగరంలోని 49వ డివిజన్ నందు పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో షేక్ రియాజ్‌తో కలిసి పాల్గొన్నారు.







# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మార్టూరు నూతల పాడు, భీమవరం, ఇంకొల్లు, దగ్గుబాడు, వింజనంపాడు గ్రామాలలో పర్యటించిన ఆయన ప్రజా సమస్యలు తెలుసుకుంటూ... ప్రజలను కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ... పలు కుటుంబాలను ఓదారుస్తూ... ధైర్యం చెప్పారు. ఉదయం క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయా గ్రామాలలో సమస్యలు తెలుసుకున్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్టూరు, రాజుపాలెం, యద్దనపూడి, చింతపల్లిపాడు, కడవకుదురు, పర్చూరు తిమ్మరాజుపాలెం గ్రామాలనుంచి వచ్చిన నాయకులతో ముచ్చటించారు. అనంతరం మార్టూరులో జరుగుల సురేష్ నూతన

## ప్రజలను పలకరిస్తూ.. ఓదారుస్తూ సాగిన పర్యటన



గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరై సత్యనారాయణ స్వామి వ్రతం పూజలో పాల్గొని, సురేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కడవకుదురు గ్రామ బీసీ గౌడ సోదరులను తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఆదిపూడి గ్రామానికి చెందిన పలువురికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. భీమవరం గ్రామానికి చెందిన నాయుడు నాగేశ్వరరావు కుమారుడు అనుదీప్ వివాహ వేదిక సందర్భంగా శుభాకాంక్షలు అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు నాయకులను పలకరించారు. అనంతరం ఇంకోల్లుకు చెందిన నాయుడు రాజేంద్ర ప్రసాద్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చిలుకూరి వీరవసంత రావు కుమారుడు మనోజ్ చౌదరి వివాహ వేడుక సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దగ్గుబాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎం.మక్బూల్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.నూతలపాడు గ్రామానికి చెందిన కాని శెట్టి సుబ్బారావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళ్ళ అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నేనుపాడు గ్రామానికి చెందిన తోబాటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

# ముత్తుముల సమక్షంలో 40 కుటుంబాలు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం, నరవ బయనపల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు మీసాల పాపయ్య యాదవ్ గ్రామంలోని 40 కుటుంబాలతో సహా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన నరవ - బయనపల్లె గ్రామానికి చెందిన రమేష్, వెలిదేండ్ల బాల రంగారెడ్డి, బోయిల్ల పొలిరెడ్డి, చింతకుంట్ల పీరయ్య, వీరమాసి భాస్కర్, దిబ్బగార్ల కాశన్న, కొలురి పెద్దకాశన్న, దుగ్గేపోగు చిన్న రంగయ్య, కోవెలకుంట్ల జమాలయ్య, బందెల రాజబాబు, బాబు, వీరమాసి పెద్ద భాస్కర్, దుగ్గేపోగు దావేద్, బుజ్జి, దానం, లక్ష్మయ్య, అమడాల వసంత్, పోలిరెడ్డి, నరసింహులు, మస్థానయ్య, రంగనాయకులు, శివకిశోర్, రవికృష్ణ, శివ, చంద్రమౌళి, మీసాల రాజగోపాల్, మండేన్న, మస్థానయ్య, పెద్ద జమాలయ్య, కోవెలకుంట్ల బాబాయి, చాంద్ బాషా, వై.సాయి, గుళ్లకుంట్ల మస్తాన్, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది

## మొవ్వ శరత్‌చంద్ర

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యాలయం బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మువ్వా శరత్ చంద్ర నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల ప్రదేశ్ గా మార్చారని జగన్ మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లను మత్తు పదార్థాలకు బానిసగా చేసి ఓట్లు దండుకోవాలనే కుట్ర చేస్తున్న వైసీపీ. రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో డ్రగ్స్ సరఫరా యద్దేచ్ఛగా జరుగుతున్నాయి.కర్నూలు మెడికల్ కాలేజీ, ఒంగోలు రిమ్స్ కాలేజీలో మెడికల్ విద్యార్థులు పట్టపగలే గంజాయి సేవించి వీధిరౌడీల్లా దాడులు చేసుకున్నారు. గంజాయి వినియోగం ఆ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ 12 వ స్థానానికి తెచ్చారు.టీడీపీ హయాంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ నెం.1 స్థానంలో ఉంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో నెం.1 స్థానంలో ఉంది.గతంలో గుజరాత్ ముంద్రా పోర్టులో ఆఫ్ఘనిస్తాన్ నుండి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న 72వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది.నేడు బ్రెజిల్ నుంచి వైజాగ్ పోర్టుకు రూ.50వేల కోట్ల డ్రగ్స్ దొరికాయి.యువత వైసీపీ రొచ్చులో పడకుండా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విలువైన ఓటు ద్వారా తమ భవిష్యత్ ను బంగారు మయంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బాపట్ల పార్లమెంటరీ టి,ఎన్,ఎస్,ఎఫ్ నాయకులు కుర్రా ధనేంద్ర, సెక్రటరీ గోపి, రమేష్, సాధిక్, సురజ్ తదితరుల పాల్గొన్నారు.

# అల్లా చూపిన మార్గం అనుసరణీయం, ఆచరణీయం : దామచర్ల



## ఉమ్రా యాత్రకు బయలుదేరిన ముస్లిం సోదరులకు ఆత్మీయ వీడ్కోలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: అల్లా చూపిన సన్మార్గం సమస్త మానవాళికి అనుసరణీయం, ఆచరణీయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాపూజీ కాంప్లెక్స్ వద్ద ఒంగోలు నగరం నుండి పవిత్రమైన ఉమ్రా యాత్రలో భాగంగా మక్కాకు బయలుదేరుతున్న ముస్లింలను మర్యాద పూర్వకంగా కలిసి అనంతరం దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రకు వెళుతున్న వారితో మాట్లాడారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ఉమ్రా యాత్రకు బయలు దేరుతున్న మీ అందరికీ అల్లా ఆశీస్సులు తప్పక లభిస్తాయని అన్నారు. మక్కా మదీనా సందర్శించినప్పుడు విశ్వ మానవ శ్రేయస్సు కోసం అల్లాను ప్రార్థించాలని ఆయన కోరారు. జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్, యం.డి. సాదిక్ భాయ్, షేక్ అబ్దుల్ రషీద్, కాలేషా బాబు, గోల్డ్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి 20 కుటుంబాలు టీడీపీలో చేరిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎనికపాడు గ్రామంలో 20 కుటుంబాలు మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. సంత నూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ వారిని ఆపార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, పుట్టా కిషోర్, రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ ఇవరం గోవింద్, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా సెక్రటరీ రావులపల్లి సురేష్, పుట్టా సాంబశివరావు, ముండ్లమూరి ప్రసాద్, నల్లూరి వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లూరి వెంకట్రావు పాల్గొన్నారు.

# యువత ఆలోచించి ఓట్లు వేయాలి : రాయపాటి జగదీష్

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సింగరాయకొండలో విద్యార్థి యువ జన సంఘాల ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి రాయపాటి జగదీష్ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఓటుతో ఏదైనా సాధించవచ్చు అని, యువత విద్యార్థి డబ్బుకు మందు కు నమ్మకుండా తెలుగు ప్రజల సత్తా ఢిల్లీ పార్లమెంట్‌లో మాట్లాడే రాయపాటి జగదీష్‌కి మద్దతుగా ఉండా లన్నారు. విద్యార్థి యువత మార్పు దేశ ప్రగతికి మెట్లు అవుతాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గం ఇన్చార్జ్ మసనం రాజా, రవి, చరణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి ఎస్సై కోటయ్య

పొదిలి రూరల్, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎటువంటి అవాంఛనీయ



కార్యక్రమాలకు పాల్పడుద్దని జీ కోటయ్య సోమవారం సూచించారు. పొదిలి మండలం జువ్వలేరు గ్రామ పంచాయతీని సందర్శించి ప్రజలకు వివిధ సూచనలు చేస్తూ ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాల రాయుళ్లు అరెస్ట్ నగదు కోడిపుంజుల స్వాధీనం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ :మండలంలోని మునగపాడు శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై ఎస్సై మాధవరావు, పోలీసు సిబ్బం దితో మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో రెండు కోడి పుంజులు, రూ.1750 లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు వారిని అరెస్ట్ చేసి కోర్టు పంపుతున్నట్లు చెప్పారు.

## ప్రజారోగ్యంపై వైద్యసిబ్బంది నిర్లక్ష్యం

### - వైద్యసేవలపై వైయస్ఆర్ టియుసి నేత మేకల బాలు ఫిర్యాదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రజారోగ్యంపై సిబ్బంది నిర్లక్ష్యం విడనాడి వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్(బాలు) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కోరారు. మంగళవారం చేతికి చిన్నగాయం కావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేకల బాలు సందర్శించగా ఆసమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం విధుల్లో ఉన్న సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలు నమ్మకం కోల్పోయారని ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తున్నారని పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం వైద్యశాలలో అన్నివసతులు కల్పించడంతో పాటు అవసరమైన మేర వైద్యులను,సిబ్బందిని నియమించినా వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వవైద్యశాలకు రావడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా జిల్లా వైద్య అధికారులు తగిన చర్యలు చేపట్టి మండల ప్రజలకు వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మేకల బాలు కోరారు.

## ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే వైసీపి ప్రభుత్వ ద్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని వంగపాడు, ఎగవపల్లి, గ్రామపంచాయతీలో వైసీపి శ్రేణులు ఎన్నికల



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరిరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావులపల్లి తిరుపతి నాయుడు, ఎంపిటిసి సభ్యురాలు హాజరతమ్మ, పోలక సిద్ధారెడ్డి రామసుబ్బారెడ్డి, గుడిపాడు సర్పంచ్ నాగేంద్ర రెడ్డి, సేవాదళ్ శ్రీహరిరెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి, కృష్ణ పురం సర్పంచ్ నరాల వెంకట రెడ్డి, మానేపల్లి పేతురు, షేక్ మస్తాన్, చల్లగాలి గురుస్వామి, పోలక మాలకొండయ్య, గురావాజీపేట సర్పంచ్ రవి, వెంకటేశ్వర్లు, గృహ సారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి.... ఉగ్రను గెలిపించండి

### - లింగంగుంట్ల మాజీ సర్పంచ్ రాపతాటి రమణయ్య





హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగం గుంట్ల పంచాయితీ గల రక్షణాపురం ఎస్సీ కాలనీలో మన ఊరు మన ఉగ్ర శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ, క్యాలెండర్ పంపిణీ చేస్తూ డాక్టర్ శ్రీముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు వివరించడం జరుగుతున్నది. రానున్న రోజుల్లో కనిగిరికి పూర్వవైభవం వస్తుందని అందరివాడు మన ఉగ్ర అన్న మన ఊరు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు మురహరి నరసయ్య, రెడ్డెం, తిరుపతి రెడ్డి, గాయం రామిరెడ్డి, దోసపాటి బ్రహ్మంగౌడ్, శావలి చిన్న వెంకటేశ్వర్లు, సానికొమ్ము బ్రహ్మారెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, తాతపూడి బుజ్జి, మాసపోగు ఎర్రయ్య, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, పోతురాజు వీరా బ్రహ్మం, వెలనాటి చిన్నకోటయ్య, మేకల పోలయ్య,కాటేపల్లి చిన్న ఆవులయ్య,ముక్కు వెంకటేశ్వర రెడ్డి, మల్లెల తిరుపతయ్య, కోతుల సుబ్బారావు,వెంకటేశ్వర్లు, వేసపోగు ఏసు, సూరబోయిన చిన్న బాలయ్య, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకటరావు, జనసేన ప్రధాన కార్యదర్శి పరిసపోగు నాగేంద్రబాబు,లింగం గుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి చిన్న కోటిరెడ్డి, కేతిరెడ్డి కొండా రెడ్డి, బూచి రామకోటిరెడ్డి, కే. తిరెడ్డి నాగేందర్ రెడ్డి, బేతం యెహెజ్కేలు, చలికినీడి రాజేష్, నాగూరి కోటయ్య, రాయ బాలకోటయ్య, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపికి ఓటేసి రాష్ట్రాన్ని కాపాడండి

కనిగిరి, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపికి ఓటు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం



మున్సిపాలిటీ పరిధిలోని 17, 18 వార్డులలో సూపర్ సిక్స్ పథకాలపై టీడీపి శ్రేణులు ఇంటింటా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సూన్యమని చెప్పారు. అధికారంలోకి వస్తే నిరోద్యుగులకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20 వేలు సాయం, ప్రతి స్త్రీకి నెలకు రూ.1500లు, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, చింతలపూడి తిరుపాలు, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, కోటా సురేష్, రిజ్వాన్, జక్రయ్య, చిన రామిరెడ్డి, కె.ప్రసాద్, ఏ.వెంకటేశ్వర్లు, డి.సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్య, కరణం అరుణ, వాజిదా తులసి, దొరసాని, పార్వతి, నారాయణమ్మ, దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ది డార్క్ సీక్రెట్ సినిమా టైటిల్ మరియు పోస్టర్ అవిష్కరణ

పొదిలి ,మేజర్ న్యూస్ : స్థానిక ఎన్జీఓ కార్యాలయం లో మంగళవారం పొదిలి కళాకారులు రూపొందిస్తున్న ది డార్క్ సీక్రెట్ నూతన సినిమా టైటిల్ మరియు పోస్టర్ ను ఆవిష్కరించారు.యువ దర్శకుడు రిషి దర్శకత్వం లో ఏప్రిల్ 15 న పూజ కార్యక్రమాల అనంతరం సెట్స్ మీదకు వెళ్తున్నట్లు




చెప్పారు.ఈ సినిమాలో ఎక్కువ శాతం పొదిలి లోని కళాకారులు తో రూపొందిస్తున్నామన్నారు.హీరో అనుదీప్ మాట్లాడుతూ రిషి చెప్పిన కథ నచ్చి తన మిత్రుల సహకారం తో ఈ సినిమా తీస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వినోద్ రాజ్, నాగశ్రి, బెల్లంకొండ శ్రీనివాస్,జయరామ్ రెడ్డి, డీఓపి వెంకట్,ఎడిటర్ కృష్ణ బూదాల జోషి, శివకోటి,దేసు ప్రసాద్,సూర్య,అశోక్ బండి తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులపై దాడి చేసిన వైసీపీ నాయకుడిని వెంటనే అరెస్టు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కాకినాడ శివాలయంలో పనిచేసే అర్చకులు సాయి శర్మ, విజయ్ కుమార్ శర్మలపై సోమవారం గర్భగుడి వద్ద జరిగిన భౌతిక దాడులను బ్రాహ్మణ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు తీవ్రంగా ఖండించారు. అర్చకుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయంలో పనిచేస్తున్న అర్చకులను కాళ్ళతో తన్ని భౌతిక దాడి చేసిన వైసిపి మాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన కోరారు. నిందితుడికి మద్దతిస్తున్న ఆలయ ఈఓ, కాకినాడ డిసిలను వెంటనే బదిలీ చేయాలని బ్రాహ్మణ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

## వీరాయపాలెం విఆర్వో మృతి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వీరాయపాలెం విఆర్వో దేసు జయ ప్రకాష్ (48) గుండె పోటుతో మృతి చెందారు. మృతుడు స్వగ్రామం బోట్లపాలెం మృతునికి భార్యతోపాటు ఇరువురు సంతానం ఉన్నారు. ఆయన మృత దేహాని రెవిన్యూ సిబ్బంది పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రజా సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

### - ఎన్నికల పరిశీలకులు చింతలచెరువు



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. మంగళవారం మున్సిపాలిటీలోని 13వ వార్డులో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దేవకి రాజీవ్, కనిగిరి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు తమ్మనేని సుజాత, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, బి.పిచ్చిరెడ్డి, డాక్టర్ రసూల్, ముత్యాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

